


మా కలం - సామాన్యుడి బలం
# నంది పత్రిక
జాతీయ తెలుగు దిన పత్రిక
GSTIN 37AMRPM5719R1ZX
RNI-APTEL/2023/88162
ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 258 | శుక్రవారం 25 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3


## రాత్రివేళ మాజీ మేయర్ ఇంటికి పోలీసులు !






# విశాఖ భాగస్వామ్య సదస్సుపై సీఎం రివ్యూ!

విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 31వ సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్–2026 సన్నాహక కార్యక్రమాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీ.సాయిప్రసాద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విశాఖ సదస్సుకు సన్నాహకంగా రాష్ట్రంలోని ఐదు ప్రధాన ప్రాంతాలైన విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, అనంతపురం తిరుపతిలలో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల ప్రత్యేకతలు, అక్కడ లభ్యమయ్యే పెట్టుబడి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని చర్చలు జరపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ రీజినల్ కాన్ఫరెన్సుల ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఎంవోయూలు కుదుర్చుకోవాలని స్పష్టం చేశారు. భాగస్వామ్య సదస్సు అనేది కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తినింపేలా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాండింగ్ అంతర్జాతీయ స్థాయిలో మరింత పెరిగేలా ఉండాలని పేర్కొన్నారు. పెట్టుబడులతో పాటు ఇతర కీలక రంగాలు, అంశాలపైనా ఈ సదస్సులో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో రూ.22.57 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని వెల్లడించారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల విలువైన 473 ప్రాజెక్టులు కార్యాచరణ రూపం దాల్చగా, కన్వర్ట్ అయిన ప్రాజెక్టులలో ఇప్పటికే 247 ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో గ్రౌండింగ్ కూడా పూర్తయినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

## పవన్ కల్యాణ్‌తో వంగవీటి రాధాకృష్ణ ఆత్మీయ భేటీ



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన వంగవీటి రాధా
మంగళగిరి క్యాంపు కార్యాలయంలో సమావేశం
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై సుదీర్ఘ చర్చ

## దానంకు సుప్రీం కోర్టులో చుక్కెదురు

- అనర్హత వేటుపై దాఖలు చేసిన పిటిషన్ డిస్మిస్,
- హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోని సర్వోన్నత న్యాయస్థానం,
- పార్టీ ఫిరాయింపుపై స్పష్టమైన ఆధారాలున్నాయన్న ధర్మాసనం,
- ఒక పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి.. మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీపై అభ్యంతరం,
- స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడంపై దానం తరఫు న్యాయవాదుల వాదనలు,

2లో



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ ల




## అధికార, ప్రతిపక్షాల మధ్య 'డాక్యుమెంట్ వార్'..!

ఏది నిజమైనదో..
ఏది నకిలీదో..
నమ్మశక్యం కాని పరిస్థితి

- నేతలంతా తమతమ స్థిరాస్తులకు కాపాడుకునే తపన
- ఈ క్రమంలో ఒకరిపై మరొకరు బురదజల్లుకునే ప్రయత్నం
- పార్టీల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న భూ దోపిడీ వ్యవహారం
- పరస్పరం ఆధారాలతో కూడిన ఆరోపణలు.. దస్తావేజుల పైనా విచారణ
- అధికారులిచ్చిన డాక్యుమెంట్లతో బీఆర్ఎస్‌పై సర్కారు అటాక్
- మా భూములకు ఆధారాలివిగో.. అంటూ ప్రతిపక్ష నేతల కౌంటర్
- ఇరు పక్షాల్లోనూ భూ అక్రమాలున్నట్లు నమ్ముతున్న జనం
- ఉన్నతాధికారుల కమిటీ రంగంలోకి దిగి కొనసాగిస్తున్న దర్యాప్తు అయోమయం
- ఏ ఒక్కరినీ దోషిగా తేల్చలేని దుస్థితిలో ఉందని వెల్లువెత్తుతున్న విమర్శలు
- రాజకీయ ఆధిపత్య పోరులో సామాజిక విలువలు బజారుపాలు
- పార్టీల పైనే కాదు.. అగ్రనేతల విశ్వసనీయతకూ కోలుకోలేని దెబ్బ
- ఎవరు అధికారంలోకి వచ్చినా దోచేస్తున్నారంటున్న సమాజం

## తెలంగాణ విజన్, సంక్షేమ పథకాలకు దక్కిన పురస్కారం



2లో

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ఆయన ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ మహమ్మద్ 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ (ఉత్తమ ప్రజాసేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళంకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ దివంగత నేత ఆర్యదాన్ మహమ్మద్ జ్ఞాపకార్థం 'ఆర్యదాన్ మహమ్మద్ ఫౌండేషన్' ఈ పురస్కారాన్ని అందజేస్తోంది.

**సంక్షేమ పాలనకు గుర్తింపు..** తెలంగాణ రాష్ట్రంలో రైతులు, వెనుకబడిన వర్గాలు, ఇతర వర్గాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న వినూత్న పథకాలు, ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ వెల్లడించారు. ఎంపీ బెన్నీ బెహనాన్, కేరళం రెవెన్యూ మంత్రి ఎన్.పి. అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్పట్ట నారాయణన్‌లతో కూడిన సెలక్షన్ జ్యూరీ.. తెలంగాణ సీఎం ప్రజాస్వామ్య విలువల పట్ల చూపుతున్న నిబద్ధతను

## జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి.. తక్షణమే దిగిపోవాలి:

- ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రెస్ మీట్
- మోదీ, అమిత్ షాలు 'ఓట్ల దొంగతనం' చేస్తున్నారని సంచలన ఆరోపణ
- సీఈసీ వెంటనే రాజీనామా చేసి, అప్రూవర్‌గా మారాలని డిమాండ్
- ఈసీలో అంతర్గత విభేదాల వార్తల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ

2లో



## ఉప ఎన్నికకు రంగం సిద్ధం!

- బరిలోకి దానం నాగేందర్ మళ్లీ..?
- కాంగ్రెస్ నుంచి గట్టి వ్యూహం
- బీఆర్ఎస్‌లో టికెట్ కోసం రేసు.. పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ముందంజ
- బీజేపీ నుంచి చింతల రామచంద్రారెడ్డి, ఇంద్రసేన్‌రెడ్డి పేర్లపై చర్చ

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత అంశంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇవ్వడంతో ఉప ఎన్నికకు మార్గం సుగమమైంది. హైకోర్టు తీర్పును సమర్థిస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవడంతో దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవిపై అనర్హత కొనసాగనుంది.

2లో

## ఖైరతాబాద్‌లో పోటీ చేసే అర్హత ఆ పార్టీలకు లేదు!

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు,
- దానం నాగేందర్ అనర్హత కేసుపై సుప్రీం తీర్పు నేపథ్యంలో స్పందన,
- సుప్రీం తీర్పుతోనైనా పార్టీలకు సిగ్గు రాలేదా? అంటూ ప్రశ్న,
- అవకాశవాద రాజకీయాలకు ప్రజలే చరమగీతం పాడాలి,
- ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు,
- ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేసే నైతిక అర్హత లేదన్న బండి సంజయ్,
- హిందూ బంధువులంతా ఏకమై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఓడించాలని పిలుపు,

2లో



## హైదరాబాద్ గణేశ్ బందోబస్తు విధుల్లో ఎస్సై దుర్మరణం.

నిందితుడి కోసం పోలీసుల గాలింపు



గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో ఎస్సై వెంకన్న మృతి
హైదరాబాద్‌లో గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఘటన
ప్రమాదం తర్వాత స్వగ్రామానికి వెళ్లగా ఆరోగ్యం క్షీణించి కన్నుమూత

# అధికార, ప్రతిపక్షాల మధ్య 'డాక్యుమెంట్ వార్'..!

రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాల భూ దోపిడీ, అక్రమ ఆస్తుల వ్యవహారంపై గతంలో ఎన్నడూ లేనివిధంగా యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, చట్టాలను ఉల్లంఘించి అక్రమంగా భూములకు స్వాధీనం చేస్తున్నారనే అంశంపై ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్న క్రమంలో కొనసాగుతున్న విచారణ అస్తవ్యస్తంగా, అగమ్యగోచరంగా తయారైంది.ఆ భూముల్లో అక్రమాలు జరిగాయంటూ అధికార కాంగ్రెస్, కాదుకాదు.. ఆ భూములన్నీ మావే, ఆధారాలివిగో.. అంటూ బీఆర్ఎస్ నేతల మధ్య గత కొన్ని రోజులుగా ప్రశ్చన్న యుద్ధం కొనసాగుతోంది. ఆరోపణలను రుజువు చేసే క్రమంలో వెలుగు చూస్తున్న ఆ భూ దస్త్రాల వెనక అనేక నమ్మలేని నిజాలున్నాయని తెలంగాణ సమాజం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో పట్టి పీడిస్తున్న అనేక ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఇలా పోట్లాడుకోవడం అర్థరహితమని, ప్రజా ప్రతినిధులుగా బాధ్యతారాహిత్యమేనని విశ్లేషకులు ఎద్దేవా చేస్తున్నారు.చేసింది దోపిడీయే అయినా.. కాదుకాదంటూ బుకాయిస్తూ పక్కా ఆధారాలు, సంక్రమించి ఆస్తులకు సంబంధించిన దస్త్రాలు చూపిస్తూ అధికారులను సైతం బోల్తా కొట్టిస్తున్నారు. ఈ తరహా వ్యవహారం రెండు పక్షాల్లోనూ కొనసాగుతోంది. ఈ క్రమంలో రాజ్యాంగభద్దంగా ఎన్నికల్లో గెలిచి, ప్రజాస్వామ్యయుతంగా పాలకులుగా మారిన నేతలంతా సమాజాన్ని ఇష్టారాజ్యంగా దోపిడీ చేశారన్న వాదన బలపడుతోంది. వారం పది రోజులుగా ఉన్నతాధికారుల కమిటీ రంగంలోకి దిగి కొనసాగిస్తున్న దర్యాప్తు ఏ ఒక్కరినీ దోషిగా తేల్చలేని దుస్థితిలో ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికార, ప్రతిపక్షాల మధ్య 'డాక్యుమెంట్ వార్'లో ఏది నిజమైనదో.. ఏది నకిలీదో.. నమ్మశక్యం కాని పరిస్థితి నెలకొంటోంది. పార్టీలు ఏవైనా నేతలంతా స్థిరాస్తులను కాపాడుకునే క్రమంలో ఒకరిపై మరొకరు బురదజల్లుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.తీవ్రమైన విమర్శలను ఎదుర్కొంటున్న ఈ తాజా పరిణామాలు పార్టీల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. బహిరంగం కాకపోయినా.. భూ దోపిడీ వ్యవహారంలో అంతా దోషులేనన్న స్పష్టత సమాజం ముందు కనిపిస్తోంది. పరస్పరం ఆధారాలతో కూడిన ఆరోపణలు.. దస్తావేజుల పైనా విచారణ అధికార యంత్రాంగానికి తలకు మించిన భారంగా, అక్రమాలు తేల్చడం గగనంగా మారుతోంది. విచారణ క్రమంలో అధికారులిచ్చిన డాక్యుమెంట్లతో బీఆర్ఎస్‌పై సర్కారు అటాక్ చేస్తోంది.అదే సమయంలో మా భూములకు ఆధారాలివిగో.. అంటూ ప్రతిపక్ష నేతల కౌంటర్లూ అదేస్థాయిలో ఉంటున్నాయి. ఒకప్పుడు ఏమీ లేనివాళ్లంతా రాజకీయాల్లోకి వచ్చి, అగ్రనేతలుగా మారి అంచనాలకు అందని స్థాయిలో ఆస్తులు కూడబెట్టుకున్న వ్యవహారం ప్రజాక్షేత్రంలో వారిని దోషులుగా, ద్రోహులుగా నిలబెడుతోంది. ఆధారాలు ఉన్నా, లేకున్నా.. ఇరు పక్షాల్లోనూ భూ అక్రమాలున్నట్లు జనం మాత్రం నమ్ముతున్నారు. తమదే పైచేయిగా నిలవాలన్న పట్టుదల, పోరాటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య జరుగుతున్న రాజకీయ ఆధిపత్య పోరులో సామాజిక విలువలు బజారుపాలవుతున్నాయి.పార్టీల పైనే కాదు.. అగ్రనేతల విశ్వసనీయతకూ కోలుకోలేని దెబ్బ తగులుతోంది. ఎవరు అధికారంలోకి వచ్చినాడ దోచేస్తున్నారంటున్న సమాజమంతా ఆందోళనతో, ఒకింత ఆగ్రహంతో సమయం కోసం వేచిచూస్తోంది. భూముల దోపిడీ వ్యవహారంలో ఇరు పక్షాలకు చెందిన నేతల ఆస్తుల డాక్యుమెంట్లు అధికారుల వద్ద ఉన్నాయి. వాటిలో ఏ డాక్యుమెంట్ అసలైనది? ఏది అడ్డదారిలో సృష్టించినది? అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. ఎందుకంటే వారి ఆస్తులకు సంబంధించిన ఆధారాలన్నీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తమై ఉన్నాయి. ఆ నేతలు అధికారంలో ఉన్న సమయంలో అవన్నీ సక్రమమేనని ఇదే అధికారులు ధృవీకరించారు.పూర్వకాలంలో ఆస్తుల దస్తావేజులు చూపిస్తే.. జనం గుడ్డిగా నమ్మే పరిస్థితి ఉండేది. నకిలీ డాక్యుమెంట్ల సృష్టీకరణలో దోహదపడుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ వ్యవస్థ వచ్చిన నేటి యుగంలో వాటిని నమ్మలేని పరిస్థితి నెలకొంది. ఆయన చూపించిన డాక్యుమెంట్ కరెక్ట్ కాదని, వీళ్లు మరో డాక్యుమెంట్స్ చూపిస్తున్న పరిస్థితిని ఉన్నతాధికారులు సైతం కాదనలేకపోతున్నారు. చివరకు డాక్యుమెంట్ల ఆధారాలపై కూడా విచారణ జరిపి క్రాస్ చెక్ చేసుకోవాల్సిన దుస్థితి కనిపిస్తోంది.మా భూములకు ఆధారాలివిగో అంటూ దస్తావేజులతో ప్రెస్ మీట్లు పెట్టినా, జనం సీరియస్‌గా తీసుకోవడం లేదు. రాజకీయ నేతలు మాటలు చెప్పడం, తప్పడం లాంటి వాటికి కూడా సమాజం, జనం అలవాటు పడిపోతోంది. రాజకీయ నేతల ఆధిపత్య పోరులో సామాజిక విలువలన్నీ దిగజారి పోతున్నాయంటూ సామాజికవేత్తల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య భూముల అక్రమ వ్యవహారాలపై ప్రశ్చన్న యుద్ధమే జరుగుతోంది.కేసీఆర్, కేటీఆర్ వివిధ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్లలో పేర్కొన్న భూముల వివరాలు, తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వెల్లడించిన లెక్కలు చర్చనీయాంశంగా మారాయి. దీనికి తోడు తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివిధ ఎన్నికలప్పుడు కేసీఆర్, కేటీఆర్ ఈసీకి సమర్పించిన అఫిడవిట్లను సోషల్ మీడియా వేదికగా బయటపెట్టడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. 2004లో కేసీఆర్‌కు ఒక్క ఎకరం భూమి కూడా లేదని అఫిడవిట్‌లో పేర్కొనగా.. 2023 నాటికి ఆయన కుటుంబం పేరిట 53.30 ఎకరాలు ఉన్నట్లు అఫిడవిట్‌లో చూపించారు. ఇక 2010లో కేటీఆర్ పేరిట కేవలం ఒక్క ఎకరం మాత్రమే ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొనగా.. 2023 నాటికి ఆయన కుటు-ంబం పేరిట 75 ఎకరాలు ఉన్నట్లు చూపించారు. పదేండ్లలో ఇంత భూమి ఎలా పెరిగిందంటూ సోషల్ మీడియాలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు కాంగ్రెస్ నాయకులు సైతం అడ్డగోలుగా భూములు కూడబెట్టుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడబెట్టిన భూములు, ఆస్తులే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివిధ ఎన్నికల్లో వారు ఈసీకి సమర్పించిన అఫిడవిట్లను బహిర్గతం చేస్తూ రాజకీయాలను హీటెక్కిస్తున్నారు. ఎన్నికల అఫిడవిట్లలో కేసీఆర్ కుటుంబ సభ్యులు స్వయంగా సమర్పించిన గణాంకాలు, తాజాగా అసెంబ్లీలో సీఎం వెల్లడించిన అధికారిక లెక్కలను బేరీజు వేస్తే వారి భూములు కాలక్రమేణా ఏ స్థాయిలో రెట్టింపయ్యాయో స్పష్టమవుతోంది. 2010 నాటికి కేసీఆర్ కుటుంబం పేరి ట కనీసం ఒక్క గుంట భూమి కూడా లేకపోగా (సున్నా ఎకరాలు), 2014 సార్వత్రిక ఎన్నికల సమయాని కి అది 38 ఎకరాలకు, 2023 ఎన్నికల నాటికి 53.30 ఎకరాలకు, తాజాగా ప్రభుత్వం అసెంబ్లీలో బయటపెట్టిన రికార్డుల ప్రకారం ఏకంగా 67.13 ఎకరాలకు ఎగబాకింది. ఇక కేటీఆర్ కుటుంబం విషయానికొస్తే 2010లో కేవలం ఒకే ఒక్క ఎకరం ఉన్న భూమి.. 2014 నాటికి 31 ఎక రాలకు, 2023 నాటికి 75 ఎకరా లకు, మొన్న లెక్కలతో ఏకంగా 123.19 ఎకరాలకు విస్తరిం చింది.మాజీ మంత్రి హరీశ్ కుటుంబానికి 2010, 2014లలో 17.3 ఎకరాల చొప్పున ఉండగా, 2023 ఎన్నికల నాటికి 21.5 ఎకరాలకు, ప్రస్తుతం 30.16 ఎకరాలకు చేరింది. మరోవైపు కవిత కుటుంబానికి 2010లో వ్యవసాయ భూమి నమోదు కాకపో గా, 2014, 2023లలో 27 ఎకరాల చొప్పున ఉన్నట్లు చూపించి, ఇప్పుడు అది 37.26 ఎకరాలకు ఎలా ఎగబాకిందని కాంగ్రెస్ నేతలు నిలదీస్తున్నారు.మరోవైపు ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ.. ప్రభుత్వం జరుపుతున్న విచారణను, ప్రజాప్రతినిదుల సర్వేలను ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. తమ ఆస్తుల వివరాలన్నీ క్రమం తప్పకుండా ఆదాయపన్ను శాఖకు, ఎన్నికల కమిషన్‌కు అఫిడవిట్ల రూపంలో సమర్పించామని, అన్నీ పారదర్శకమైనవని వాదిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ ఫాంహౌస్ డ్రామాలు ఆడుతోందని, ధైర్యముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ సవాల్ విసురుతోంది. న్యాయపరంగా అక్రమాస్తులను నిరూపించడం సుదీర్ఘమైన ప్రక్రియ. కేవలం ఫాంహౌస్ ఉంది అనగానే అది అక్రమాస్తి అయిపోదు. నిధుల మళ్లింపు లేదా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిరూపించాల్సి ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన సంక్లిష్టతల కంటే, ప్రజా కోర్టులో బిఆర్ఎస్ నేతల నైతికతను దెబ్బతీయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఏది ఏమైనా, ఆరోపణలు మీడియాకు పరిమితం కాకుండా అధికారిక విచారణల స్థాయికి వెళ్తేనే ఈ ఫాంహౌస్ లొల్లికి ఒక ముగింపు దొరుకుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమ వుతోంది.2004 నాటి కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్ స్వయంగా సమర్పించిన ఫారం-26 నామినేషన్ అఫిడవిట్‌ను ఆయన ప్రజల ముందుకు తెచ్చారు. ఆ దస్తావేజుల ప్రకారం.. కేసీఆర్‌కు గానీ, ఆయన సతీమణికి గానీ ఒక్క గుంట వ్యవసాయ భూమి గానీ, కనీసం వ్యవసాయేతర భూమి గానీ లేదని, అప్పట్లో బంజారాహిల్స్ రోడ్ నం.14లోని రూ.70 లక్షల విలువైన ఇల్లు మినహా స్థిరాస్తుల కాలమ్‌లో నిల్ అని రాసి ఉండడాన్ని కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారు. పదేళ్లు అధికారంలో ఉండగా ధరణిని ఆయుధంగా మలచుకుని ప్రభుత్వ, పేదల, దళితుల అసైన్డ్ భూములను మింగేశారని ఆరోపిస్తున్నారు. ఉద్యమకారులకు అప్పులు మిగిలితే, కేసీఆర్ మాత్రం వేల కోట్లు గడించారన్న కోణంలో రాజకీయంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

# జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి.. తక్షణమే దిగిపోవాలి

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఒక "దేశద్రోహి" అని, ఆయన దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ప్రమేయంతో దేశంలో 'ఓట్ల దొంగతనం' (జశీవ ఎష్ట్రశీతీఱ) జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. జ్ఞానేశ్ కుమార్ ను ఆయన 'పరిరక్షకులే' కాపాడుతున్నారని మండిపడ్డారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, దేశంలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ మౌనంగా ఉండదని హెచ్చరించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు (రాజూవఎఱఖశ్రీ ×శ్‌వఅంఱజవ =వజఱంఱశీఅ -ూ×=) సంబంధించి గత 10 నెలల్లో ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినా, వాటిని సీఈసీ పట్టించుకోలేదని వచ్చిన మీడియా కథనాలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఎన్నికల సంఘంలో ఈ అంతర్గత విభేదాలే తన ఆరోపణలకు బలమైన ఆధారమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "అబ్‌కీ బార్ 400 పార్" అని, దశాబ్దాల పాటు అధికారంలో ఉంటామని మోదీ, అమిత్ షాలు గతంలో ఎంతో ధీమాగా చెప్పారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యతిరేకత సర్వసాధారణమని, అలాంటిది బీజేపీకి మాత్రం ఎలా వర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. "1971 యుద్ధంలో దేశానికి ఘన విజయం అందించిన ఇందిరా గాంధీ వంటి నేత కూడా ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా వ్యతిరేక పవనాలు ఉన్నా, అవి అకస్మాత్తుగా ఎలా మాయమయ్యాయి?" అని రాహుల్ నిలదీశారు. దీనికి కారణం 'ఓట్ల దొంగతనం' జరగడమేనని తమ పార్టీ ఒక నిర్ధారణకు వచ్చిందని ఆయన అన్నారు."ఓట్లను దొంగిలిస్తే రాజ్యాంగానికి పునాదులే ఉండవు. దొంగిలించబడిన ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు చేసే చట్టాలు కూడా చట్టవిరుద్ధమే అవుతాయి. దీనిని 'చట్టాల దొంగతనం' అంటారు. దాని ఫలితంగా సంస్థాగత మార్పులు కూడా అక్రమమే అవుతాయి" అని రాహుల్ వివరించారు. ఈ ప్రక్రియకు బాధ్యులైన మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను దేశద్రోహులుగా అభివర్ణించారు. గతంలో జరిగిన లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దీనిపై మోదీ, షాలపై భవిష్యత్తులో తప్పకుండా విచారణ జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ, "మీరు చేసింది దేశద్రోహంతో సమానం. ఇది రాజ్యాంగంపై, దేశ చట్టాలపై జరిగిన దాడి. ఓటును కాపాడాల్సిన మీరే ఇలా చేశారు. ఇప్పటికైనా రాజీనామా చేసి, దేశ ప్రయోజనాల దృష్ట్యా అప్రూవర్‌గా మారండి" అని హితవు పలికారు. నిజాయతీగా అభ్యంతరాలు వ్యక్తం చేసిన ఇద్దరు కమిషనర్లను ఆయన అభినందించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, దీనిని నిరూపించడానికి తమ వద్ద తగినంత సమాచారం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కుట్రకు బాధ్యులైన వారికి ఏదో ఒక రోజు తప్పకుండా శిక్ష పడుతుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. కాగా, ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం గతంలోనే స్పందించింది. కమిషనర్ల మధ్య చర్చలు, అభిప్రాయ భేదాలు పరిపాలనలో సాధారణ ప్రక్రియ అని, తుది నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది. అయినప్పటికీ, రాహుల్ చేసిన తాజా ఆరోపణలతో ఈ వివాదం మరింత ముదిరినట్టయింది.

## బీసీ మహిళలకు కుట్టుమిషన్లు

తెలంగాణలో బీసీ మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత, ఆర్థికాభి వృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా సంక్షేమ పథకాలు, అవకాశాలు కల్పిస్తోంది. ఈక్రమంలోనే బీసీ సామాజిక వర్గంలో నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశగా 100 శాతం సబ్సిడీతో ఉచితంగా ప్రభుత్వం 'ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకాన్ని ప్రకటించింది తెలంగాణలో బీసీ మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత, ఆర్థికాభి వృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా సంక్షేమ పథకాలు, అవకాశాలు కల్పిస్తోంది. ఈక్రమంలోనే బీసీ సామాజిక వర్గంలో నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశగా 100 శాతం సబ్సిడీతో ఉచితంగా ప్రభుత్వం 'ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకునే విధంగా షెడ్యూల్ ప్రకటించింది. ప్రభుత్వం ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు రూ.500కే గ్యాస్‌సిలిండర్, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపార అవకాశాలు, వడ్డీ లేని రుణాలు, రుణ బీమా పథకం, ఆరోగ్యలక్ష్మి, స్వయంఉపాధి పథకాలను అందిస్తోంది. ఈ క్రమంలోనే కుమరం భీం జిల్లాలోని వెనుకబడిన తరగతుల మహిళలకు ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం మరింత ప్రయోజనం కలుగుతుందని భావిస్తు న్నారు. ప్రభుత్వ తొలి విడతగా రూ.12 వేల విలువైన ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయడానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానించింది.

**- తొలి విడతగా..** ప్రభుత్వం తొలి విడతగా ప్రతీ నియోజకవర్గానికి వెయ్యి కుట్టుమిషన్లు వంద శాతం సబ్సిడీ తో అందించాలని నిర్ణయించింది. కుమరం భీం జిల్లాలో ఆసిఫాబాద్, సిర్పూర్ రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన 18 నుంచి 55 సంవత్సరాల వరకు ఉన్న మహిళలు ఆన్‌లైన్ ద్వారా సెప్టెంబరు 30 తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే వీలు కల్పించారు. మహిళలు కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల వరకు మించకూడదు. ఒక కుటుంబం నుంచి ఒక రేషన్ కార్డుపై ఒకరికి మాత్రమే ఇందిరమ్మ ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని వర్తింపచేస్తారు. దరఖాస్తు చేసుకునే మహిళ తప్పనిసరిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి. పేద మహిళలు, నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలకు ప్రాధాన్యం ఇస్తారు. దీంతో పాటు మేర, మేరు సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఇందిరమ్మ ఉచిత కుట్టు మిషన్ లబ్ధి పొందాలంటే మహిళలకు కనీస విద్యార్హత ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. అర్హులైన అభ్యర్థులు అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దర ఖాస్తు చేసుకునే క్రమంలో ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డ్, సమ్మర్ పత్రాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను మండల, మున్సిపాలిటీ స్థాయి కమిటీల ద్వారా అర్హులను నిర్ణయిస్తారు. ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకొని మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంటుంది.

**అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి..**

**-అంజద్ పాషా, కెరమెరి ఎంపీడీవో** బీసీ మహిళలకు స్వయం ఉపాధి కోసం అర్హులైన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 30 వరకు గడువు ఉంది. కనీస అర్హత పదో తరగతి పాసై ఉండాలి. అలాగే వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు కలిగి ఉండాలి. తెల్లరేషన్ కార్డు తప్పకుండా ఉండాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు పత్రం ఆన్‌లైన్‌లో డౌన్ చేసుకొని పూర్తి వివరాలతో సమర్పించాల్సి ఉంటుంది. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చు.



# దానంకు సుప్రీం కోర్టులో చుక్కెదురు

దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం డిస్మిస్ చేసింది.ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. అనంతరం మరో పార్టీ టికెట్‌పై ఎంపీగా పోటీ చేయడాన్ని ధర్మాసనం పరిశీలించింది. పార్టీ ఫిరాయింపునకు సంబంధించి ఆధారాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నట్లు సమాచారం.అయితే, ఒక పార్టీ నుంచి ప్రజాప్రతినిధిగా కొనసాగుతూ మరో పార్టీ తరఫున పోటీ చేయడంపై రాజ్యాంగపరమైన నిషేధం లేదని దానం తరఫు న్యాయవాదులు వాదించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు కొట్టివేయడం సరికాదని వారు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

# తెలంగాణ విజన్, సంక్షేమ పథకాలకు దక్కిన పురస్కారం

ప్రత్యేకంగా అభినందించింది. **కేరళంలో అవార్డు ప్రదానోత్సవం**ఆర్యదాన్ మహమ్మద్ 4వ వర్ధంతి సందర్భంగా కేరళంలోని నిలంబూర్ వేదికగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారం కింద రూ.1 లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం , జ్ఞాపికను అందజేస్తారు. ఈ వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంగం) కేసీ వేణుగోపాల్ పాల్గొని 'ఆర్యదాన్ మహమ్మద్ స్మారక ఉపన్యాసం' చేయనున్నారు. కేరళం కాంగ్రెస్ సీనియర్ నేతగా ఉన్న ఆర్యదాన్ మహమ్మద్ 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, 4 వేర్వేరు మంత్రివర్గాల్లో మంత్రిగా సేవలందించారు. దృఢమైన లౌకిక విలువలు, నిబద్ధత కలిగిన పరిపాలనాదక్షుడిగా ఆయన కేరళం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు.

# ఉప ఎన్నికకు రంగం సిద్ధం!

దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది.

దానం నాగేందర్ అనర్హత అంశంపై మొదటి నుంచి న్యాయపోరాటం చేస్తున్న బీఆర్ఎస్.. ఇప్పుడు ఎన్నికల సమరానికి సిద్ధమవుతోంది. ఉప ఎన్నిక వస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలుమార్లు కార్యకర్తలకు సంకేతాలు ఇచ్చారు. తాజా పరిణామాలతో ఖైరతాబాద్ రాజకీయాల్లో మళ్లీ వేడి పెరిగింది.

**కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ బరిలో..**బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసినా విజయం సాధించలేకపోయారు. తాజా ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరఫున మరోసారి దానం నాగేందర్‌నే బరిలోకి దింపే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంపై తనకున్న పట్టుతో గెలుపు కోసం ఆయన వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది.

**బీఆర్ఎస్‌లో కసరత్తు.. ఎవరికి ఛాన్స్?**ఖైరతాబాద్ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని భావిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపికపై కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో బలమైన నేతను రంగంలోకి దించాలని పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం.

**విష్ణువర్ధన్ రెడ్డి పేరు ముందంజ** దివంగత నేత, మాజీ మంత్రి పి. జనార్దన్‌రెడ్డి (పీజేఆర్) తనయుడు విష్ణువర్ధన్‌రెడ్డి పేరు బీఆర్ఎస్ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. ఖైరతాబాద్‌తో పీజేఆర్ కుటుంబానికి ఉన్న రాజకీయ అనుబంధం ఆయనకు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు.

**దాసోజు శ్రవణ్‌కు అవకాశం?** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయనకు నియోజకవర్గంపై పరిచయం ఉండటం, బీసీ సామాజిక సమీకరణాలు అనుకూలించే అంశాలుగా పార్టీ వర్గాలు చర్చిస్తున్నాయి.

**తలసాని సాయికుమార్, మన్నె గోవర్ధన్‌రెడ్డి పేర్లు** మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయికుమార్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మరోవైపు బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి పేరు కూడా రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**బీజేపీ వ్యూహం.. చింతల రామచంద్రారెడ్డి పేరు**ఖైరతాబాద్‌లో బీజేపీ కూడా బలమైన పోటీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన చింతల రామచంద్రారెడ్డి పేరు మరోసారి వినిపిస్తోంది. అలాగే ఇంద్రసేన్‌రెడ్డి పేరు కూడా చర్చలో ఉంది.

**ముక్కోణపు పోరు తప్పదా?** రాజధాని నగరం నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిగితే ముక్కోణపు పోరు తప్పదన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉంది.

# ఖైరతాబాద్‌లో పోటీ చేసే అర్హత ఆ పార్టీలకు లేదు!

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేసే అర్హత కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఆయన స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటికీ ఈ పరిణామాన్ని ఎవరికి వారే తమ విజయంగా భావిస్తారా? అని నిలదీశారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తారా? అంటూ ప్రశ్నించారు.అవకాశవాద, అధికార రాజకీయాలకు ప్రజలు తగిన సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. హిందూ బంధువులంతా ఏకమై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను రాజకీయంగా ఎదుర్కోవాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ గణేశ్ బందోబస్తు విధుల్లో

# ఎస్సై దుర్మరణం..

భాగ్యనగర గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) చికిత్స పొందుతూ మృతిచెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టూటౌన్ ఠాణాలో ఎస్సైగా పనిచేస్తున్న కె. వెంకన్న (57) ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆయన, గణేశ్ నిమజ్జన బందోబస్తు కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌కు వచ్చారు.వివరాల్లోకి వెళితే, ఎన్టీఆర్ గార్డెన్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్సై వెంకన్నకు విధులు కేటాయించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2 గంటల సమయంలో, సచివాలయం వైపు నుంచి అంబేద్కర్ విగ్రహం వైపు వేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు వెంకన్నను బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఎస్సై రోడ్డుపై పడిపోగా తల, కుడి మోకాలు, కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన వ్యక్తి వాహనంతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదం అనంతరం, వెంకన్నను లక్డీకాపూల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. కాస్త కోలుకున్న తర్వాత ఆయన సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఘటనపై ఫిర్యాదు చేసి, అనంతరం తన స్వగ్రామమైన కిష్టాపురానికి బయలుదేరారు. అయితే, గ్రామానికి చేరుకున్నాక మధ్యాహ్నం తర్వాత ఆయన ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, తలలో తీవ్ర రక్తస్రావం జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకన్న కన్నుమూశారు. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

**ఎస్సై మృతిపై సీపీ సజ్జనార్ తీవ్ర విచారం** ఎస్సై వెంకన్న మృతి పట్ల హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. "గణేశ్ నిమజ్జన బందోబస్తులో భాగంగా విధి నిర్వహణలో ఉన్న వెంకన్నగారు గుర్తుతెలియని వాహనం ఢీకొని మరణించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం. ప్రజల భద్రత కోసం పనిచేస్తూ ఆయన ప్రాణాలు కోల్పోవడం తెలంగాణ పోలీసు శాఖకు తీరని లోటు" అని అన్నారు. ఈ విషాద సమయంలో వెంకన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కమిషనర్, ఆ కుటుంబానికి శాఖాపరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని త్వరలోనే పట్టుకొని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# నంద్యాలలో ఘనంగా 'జిల్లా స్థాయి చిరుధాన్యాల మేళా': ...





## చిరుధాన్యాల సాగుతోనే సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా.. ఎల్నినో సంక్షోభాన్ని రైతులు అవకాశంగా మార్చుకున్నారు.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )** జిల్లా కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ ప్రాంగణ హాల్‌లో గురువారం వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ (ఏపిసిఎన్ఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో 'ఎన్ఎఫ్ఎస్ఎన్ఎం – శ్రీ అన్న 2026' జిల్లా స్థాయి చిరుధాన్యాల మేళా మరియు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో పోషకాహార లోపాన్ని పూర్తిగా పారద్రోలడమే లక్ష్యంగా రైతులు ఆలోచనా విధానం మార్చుకోవాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగవుతున్న సుమారు 70,000 హెక్టార్ల వరి, మొక్కజొన్న విస్తీర్ణాన్ని 50 శాతం మేర తగ్గించి, ఆ స్థానంలో చిరుధాన్యాలు సాగు చేయాలని, యూరియా, డీఏపీ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయ విభాగం అమలు చేస్తున్న 'ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్' (పిఎండిఎస్) విధానాన్ని ఆమె కొనియాడారు. నంద్యాల జిల్లాలో సుమారు 50,000 మంది రైతులు 60,000 ఎకరాల్లో పిఎండిఎస్ విధానాన్ని విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. పిఎండిఎస్ ద్వారా భూమిలో వేడి తగ్గి నేల సమృద్ధి చెందుతుందని, ఈ క్షేత్రాలను తోటి రైతులకు చూపించి అవగాహన కల్పించాలన్నారు. పొలం గట్లపై నిరంతరం పంటలు పండించాలని, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. మార్కెటింగ్ బలోపేతానికి ప్యాకింగ్, లేబులింగ్ పై దృష్టి పెట్టాలని, మిల్లెట్ హోటల్స్ ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఎన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లనైనా మంజూరు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం కలెక్టర్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను సందర్శించారు. స్టాల్ వద్ద "చిరుధాన్యాలే మన సంపద – ఆరోగ్యమే మన ఐశ్వర్యం" అనే నినాదంతో ఏర్పాటు చేసిన 'మానవ శరీర అవయవాల నమూనా బోర్డు' మేళా మొత్తానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శరీరంలోని వివిధ కీలక అవయవాలకు ఏయే చిరుధాన్యాలు మేలు చేస్తాయో (మెదడుకు కొర్రలు, గుండెకు సామలు, ఊపిరితిత్తులకు అరికలు, జీర్ణకోశానికి ఊదలు, కిడ్నీలకు అండు కొర్రలు, ఎముకలకు రాగులు తదితర ధాన్యాలతో) స్వయంగా చిరుధాన్యాలను అతికించి రూపొందించిన కళాత్మక చిత్రం సందర్శకులను, అధికారులను మంత్రముగ్ధులను చేసింది. జీవ ఉత్ప్రేరకాలు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, దేశీ వంగడాలు, చిరుధాన్యాలు, పసుపు, కారం, మిల్లెట్స్ బిస్కెట్స్ మరియు క్యూఆర్ కోడ్, ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. హెల్త్ & న్యూట్రిషన్ వారు ప్రదర్శించిన పోషకాహార ఉత్పత్తులను చూసి, "ప్రజారోగ్యం కోసం మంచి పని చేస్తున్నారు" అంటూ సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నున్నా వెంకటేశ్వర్లు, ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డా॥ విజయలక్ష్మి, డీడీఏ గంగాధర్, నాబార్డ్ ఏజీఎం కార్తీక్, మెప్మా పిడి దాసు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం, డీఆర్డీఏ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ఎంటీలు, ఐసీఆర్‌పీలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## జీవితాంతం నీవు నా దగ్గరే ఉంటావు: బేతంచర్ల అభివృద్ధికి రూ.86.5 కోట్లతో భారీ పనులు.

### శంకుస్థాపన చేసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.



**బేతంచెర్ల సెప్టెంబర్ 24 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణ సమగ్ర అభివృద్ధికి మరో భారీ ముందడుగు పడింది. బేతంచెర్ల పట్టణంలో దాదాపు 86.5 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్ట నున్న, పలు అభివృద్ధి పనులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం నాడు శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నిధులతో సి.సి.రోడ్లు, లైటింగ్,డ్రైన్ల నిర్మాణం,అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి వసతులు, కాలువల అభివృద్ధి, నగర పంచాయతీ భవన నిర్మాణం తదితర మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు.బేతంచర్ల పట్టణంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన రహదారులు, తాగునీరు,డ్రైనేజీ,లైటింగ్ వంటి సౌఖర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కోట్ల తెలిపారు.86.5 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులతో బేతంచర్ల పట్టణ రూపు రేఖలు మరింత మార నున్నాయని , ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోట్ల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.విజయ్ దేవరకొండ



# 9వ రోజుకు వీఆర్ఏల సమ్మె

## బాపూ! మా గోడు వినరూ! రోడ్డు ఎక్కిన వీఆర్ఏలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 25:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు రోడ్డు ఎక్కారు. మండలంలో వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు మండలంలోని 57 మంది వీఆర్ఏలు రోడ్డు ఎక్కారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. పాదయాత్రగా బయలుదేరిన వీఆర్ఏలు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. బాపూ! మా గోడు మీరైనా కాస్త పట్టించుకోండి! అంటూ వినతి పత్రాన్ని సమర్పించారు. పదోన్నతులు పేస్కేలు, జీతాల పెంపు విషయంలో ప్రభుత్వం కళ్లు తెరిపించాలని గాంధీజీని వేడుకున్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న పోరాటానికి వాల్మీకి సంఘం మద్దతు ప్రకటించింది. వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండన్న వీఆర్ఏల శిబిరానికి చేరుకొని వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తమ న్యాయమైన కోర్కెల కోసం సమ్మె చేస్తున్న వీఆర్ఏల సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లుగా ప్రకటించారు. వీఆర్ఏలు గత తొమ్మిది రోజుల నుండి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విచారించదగ్గ విషయమని వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండన్న పేర్కొన్నారు.




## సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించిన డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల సెప్టెంబర్ 24 ( నంది పత్రిక ).** డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం నాడు బేతంచెర్ల మండలంలో భారీ పరిశ్రమ అయిన పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలను పరిశీలించడం జరిగింది. సిమెంట్ ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం, భద్రతా ప్రమాణాలు మరియు పరిశ్రమ అభివృద్ధి పలు అంశాలపై ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించారు.

# లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్

### విద్యార్థులకు హిందీ భాష ఆవశ్యకతపై అవగాహన విజేతలకు బహుమతులు, ఉపాధ్యాయులకు సన్మానం



**వెలుగోడు, సెప్టెంబర్ 24 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్. ఇమ్మానియేల్, హిందీ ఉపాధ్యాయులు అప్పియ ప్రశాంత, షేక్ షావలి, సలీం, నుస్రత్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు సీనియర్ పాత్రికేయుడు, హిందీ ఉపాధ్యాయుడు సుల్తాన్ మొహిద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. ఇమ్మానియేల్, ముఖ్య అతిథి సుల్తాన్ మొహిద్దీన్, ఉపాధ్యాయుడు షేక్ షావలి మాట్లాడుతూ.. "మాతృభాష తల్లి లాంటిదైతే, హిందీ భాష అన్న లాంటిది. మన మాతృభాష తెలుగు, జాతీయ భాష హిందీ రెండు కళ్ళు లాంటివి" అని తెలిపారు. దేశంలో విద్య, ఉపాధి, వ్యాపారం మరియు ప్రయాణాల సమయంలో హిందీ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు 10వ తరగతి పూర్తిచేసేసరికి హిందీలో మంచి ప్రావీణ్యం సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన హిందీ వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి సుల్తాన్ మొహిద్దీన్‌ను పాఠశాల యాజమాన్యం శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించింది. అలాగే పాఠశాల హిందీ ఉపాధ్యాయులను కూడా కానుకలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, నూరుల్ అమీన్, నాయక్, వెంకటేష్, రవి, శ్యామల, రాధిక, ప్రసన్న, ఆబిదా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.

### కమిషనర్ ఎం.జయకృష్ణ.

**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్, వివేకానంద కూడలి, రాజన్న పార్కు, త్యాగారాజ మండపం వీధి, ఏమ్మార్ పల్లి, వైకుంఠపురం, ఎయిర్ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఉండడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. నగరంలో ఎక్కడైనా చెత్త కుప్పలు కనిపిస్తే, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేయాలని తెలిపారు. ఆయా వార్డుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ప్రజలతో మమేకమై రోడ్లపైన చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. ఏమ్మార్ పల్లి వద్ద గల అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాల నాణ్యతను, టోకెన్ల పంపిణీని పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.



## బేతంచెర్ల ప్రత్యేక అధికారిగా ఎస్. బషీర్ ఉన్నిసా బాధ్యతల స్వీకరణ.



**బేతంచెర్ల సెప్టెంబర్ 24 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ ) ప్రత్యేక అధికారిగా ఎస్.బషీర్ ఉన్నిసా గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రత్యేక అధికారినికి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా వ్యవహారాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ప్రత్యేక అధికారి ఎస్.బషీర్ ఉన్నిసా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీడీఓ ఎం. ఫజుల్ రహిమాన్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా 'శిల్పా మహిళా సహకార బ్యాంక్' ప్రారంభం!..

### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి...



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్ లో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నూతన కార్యాలయం గురువారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మరియు బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి నూతన కార్యలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మనేజర్ హరిలీల, సిబ్బంది, మాజీ మహిళా మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, ఖాతాదారులు, మహిళలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... గత 16 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా, గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా మహిళల ఆర్థిక సాధికారత కోసం ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొంటూ ఈ సహకార బ్యాంక్ అంచెలంచెలుగా ఎదుగుతోందని పేర్కొన్నారు. మహిళలు ఈ బ్యాంక్ ద్వారా అందుతున్న ఆర్థిక సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీచువారిపల్లె అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసోత్సవాలు



**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 24** ఖాజీపేట– వైఎస్ఆర్ కడప జిల్లా: ఖాజీపేట మండలం సుంకేసుల సెక్టార్ పరిధిలోని బీచువారిపల్లె అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్యం, ప్రాథమిక విద్య, బాలల వికాసం, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం, ఆహారంలో వైవిధ్యత తదితర అంశాలపై సుంకేసుల సెక్టార్ సూపర్వైజర్ ఏ. రమాదేవి అవగాహన కల్పించారు. అలాగే ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్త బి. సుభాషిణి, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేయాలి.

**వెల్దుర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి. సిపిఐ**

**కర్నూల్ జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అలాగే వెల్దుర్తి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు రెండు లక్షల దాకా రుణమాఫీ చేయాలని నష్టపరిహారం 50 వేల రూపాయలు చెల్లించాలని పశుగ్రాసం ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఉపాధి హామీ పథకముల కూలీల రోజువారి కూలీలు 700 రూపాయలు ఇవ్వాలని కోరుతూ వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం 1. దగ్గర ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు మండల కార్యదర్శి టి.కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలని కోరుతూ అలాగే బ్యాంకుల్లో ఉన్న రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 15 రకాల నిత్యవసర సరుకు ఉచితంగా పంపిణీ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రజలు వలసలకు వెళ్లకుండా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి రోజువారి కూలి 700 రూపాయలు చెల్లించాలి కరువు తీవ్రత దృశ్యాన్ని ఉంచుకొని అన్ని రకాల విద్యార్థులకు ఉచితంగా ఫీజులు చెల్లించాలి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు సిపిఐ సీనియర్ నాయకులు డి రాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు అనీలు ఏఐటియుసి చిన్న ఆటో యూనియన్ నాయకులు మధురాజు బాలరాజు యాదవ్. సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## నులిపురుగుల నివారణే లక్ష్యం

**డాక్టర్ దేవసాగర్ స్టేట్ నోడల్ ఆఫీసర్:**



**శిరివెళ్ల :-(నంది పత్రిక)**24వ తేదీ గురువారం నాడు స్థానిక ఆసుపత్రి నందు ఆరోగ్య సిబ్బందికి నులిపురుగుల నివారణ పై డాక్టర్ ముఖేష్ సమావేశం నిర్వహించారు. స్టేట్ నోడల్ అధికారిడాక్టర్ దేవసాగర్ మరియు బయో మెడికల్ అధికారి డాక్టర్ రమేష్ ఆర్ బి ఎస్ కే నోడల్ అధికారి కాంతారావు నాయక్ నులిపురుగుల నివారణ కార్యక్రమం యొక్క అమలును పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య మరియు శారీరక మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం భారత ప్రభుత్వం నిర్వహించే నులిపురుగుల నివారణ కార్యక్రమంలో 25వ తేదీ శుక్రవారం నాడు ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించి 100% లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి తెలిపారు.ఈ సమస్య వల్ల పిల్లల్లో రక్తహీనత పోషకాహార లోపం మందకొడి తనం ఏర్పడతాయని తెలిపారు.నులిపురుగుల నివారణకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీ కేంద్రాలలో మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది అందరూ భాగస్వాములై పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకునేట్లు సహకరించాలని పిలుపునిచ్చారు. పిహెచ్సి పరిధిలో రేపు 6500మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ ముకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పీహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవి కిషోర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ -- నగర పంచాయితీ కార్యాలయాల ఆవరణంలో బెంచీలు ఏర్పాటు చేయండి.

**కార్యాలయాల ఆవరణంలో ప్రజలకు టాయిలెట్స్ లేని దుస్థితి.**

**పట్టణ మండల ప్రజల సమస్యను మీరైనా తీర్చండి**



**బేతంచెర్ల సెప్టెంబర్ 24 ( నందిపత్రిక ).** ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచర్ల పట్టణంలో ఉన్న తహసీల్దార్ మరియు నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండలమరియు పట్టణ ప్రజలకు బెంచీలు , టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కోవెల రవికుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ,బేతంచెర్ల మండల, పట్టణ ప్రజలు తమ పనుల నిమిత్తం తహసీల్దార్, నగర పంచాయతీ కార్యాలయాలకు వస్తుంటారని, వారికి కూర్చోవడానికి కనీసం బెంచిలు కూడా లేవని ఆయన వాపోయారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకు టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయలేదని, తద్వారా ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన రాజకీయ నాయకులకు అధికారులు కుర్చీలు వేసి, పనులు చేసి పంపుతున్నారని కానీ, ఓటు వేసిన ప్రజలు, రైతులకు కనీస వసతులు లేవని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పత్రికల్లో పలుమార్లు ఆ సమస్య పైన ప్రచురించగా పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. కాబట్టి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా జోక్యం చేసుకొని, బేతంచెర్ల మండల ప్రజలకు కనీస వసతులు కల్పించేలా,తగు చర్యలు చే పట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జగన్మోహన్ రెడ్డి నీకు ధైర్యముంటే డి.యస్.సి. పై లోకేష్ సవాల్ను స్వీకరించి చర్చకు రా !

**కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** వై.సి.పి. అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్రెడ్డి కూటమి ప్రభుత్వం నిర్వహించిన డి.యస్.సి.పై పదేపదే అబద్ధాలు ప్రచారం చేస్తూ, లోకేస్ పై ఆరోపణలు చేయడం సరికాదనీ, జగన్మోహన్రెడ్డి తాను చేస్తున్న ఆరోపణలకు కట్టుబడి వాటిని నిరూపించేందుకు ధైర్యముంటే నారా లోకేష్ సవాల్ను స్వీకరించి వారితో ముఖాముకి చర్చకు రావాలనీ కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన సోమిశెట్టి వెంకటేశ్వర్లు జగన్కు సవాల్ విసిరారు. జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న 5 సంవత్సరాలు కాలంలో ఒక్క డి.యస్.సి. కూడా నిర్వహించకుండా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిర్వహించి, ఎక్కడ ఎలాంటి అవినీతికి తావులేకుండా ఎంతో పారదర్శకంగా డి.యస్.సి. ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఉ ద్యోగాలను భర్తీచేసి వారి కుటుంబాలకు అండగా నిలిచిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , రాష్ట్ర విధ్యాశాఖా మాత్యులు నారా లోకేష్ ప్రజల మన్ననలు పొందతుంటే దానిని జీర్ణించుకోలేని వై.యస్. జగన్మోహన్రెడ్డి తన చేతగాని తనాన్ని పక్కనపెట్టి లోకేష్ పై అబద్దపు ఆరోపణలు చేస్తూ కాలం గడపుతున్నారనీ, అయితే నారా లోకేష్ ఇప్పటికే పలుమార్లు జగన్ కు భహిరంగ సవాల్ విసిరారు, సాక్ష్యాత్తు శాసనసభ, శాసనమండలిలో కూడా చర్చకు రావాలనీ జగన్ ను కోరారు. అయినా జగన్లో చలనం రాలేదు.తాను 5 సంవత్సరాలలో ప్రజలను దోచుకోవడం, ప్రతి రోజు రాబడిని లెక్కబెట్టుకోవడమే పనిగా పెట్టుకున్న జగన్ కి ప్రజల మంచిచెడ్డల గురించి ఆలోచించి వారికి మేలు చేసే సమయం వారికి లేకపోయిందనీ అలాంటి వారు, గత ఎన్నికలకు ముందు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు డి.యస్.సి. నిర్వహించి ఉద్యోగాకలు కల్పించి మాట నిలబెట్టుకుంటే దానిని జీర్ణించుకోలేక అక్కసుతో విమర్శలు చేస్తూ లేనిది ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఏపిపియస్ సికి, డి.యస్.సి.కి తేడా తెలియని జగన్, తన హయాంలో ఏపిపియస్ సిలో జరిగిన అవకతవకలపై ఎందుకు నోరువిప్పడం లేదని ప్రశ్నించారు.జగన్ హయాంలో రాష్ట్రం అదోగతిపాలు కాగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రదాని మోది సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఒక్కోక్కటిగా పూర్తిచేస్తున్న చంద్రబాబునాయుడు ఇప్పటికే పోలవరం, అమరావతి పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. వెలిగొండ మొదటి దశను ప్రారంబించారు, బోగాపురం ఎయిర్పోర్టును ఇంకా ఎన్నో అభివృద్ధి పనులను కొనసాగిస్తూ, ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంటే జగన్మోహన్రెడ్డికి మతి భ్రమించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారనీ, వారి పిచ్చిముదిరి పరాకాష్టకు చేరిందనీ, వారు ఎర్రగడ్డకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందనీ, త్వరలో రాష్ట్రంలో పాదయాత్ర చేస్తానంటున్న జగన్, పాదయాత్ర చేసినా, రాష్ట్రం మొత్తం పొర్లు దండాలుపెట్టినా ఒకసారి జగన్ మాటలు నమ్మి మోసపోయిన ఈ రాష్ట్ర ప్రజలు వారిని మరోసారి నమ్మేస్థితిలో లేరనీ ఇక జగన్కు ప్రజలను చిత్కారాలు తప్పవనీ హెచ్చరించారు.

## నంద్యాలలో వైఎస్సార్సీపీకి భారీ షాక్ టీడీపీలో చేరిన అయ్యలూరు మాజీ సర్పంచ్ ఎల్లయ్య తోసహా 500 మంది ముఖ్య నాయకులు

**పసుపు కండువాలు కప్పి టీడీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో వైఎస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అయ్యలూరు గ్రామానికి చెందిన టీడీపీ మహిళా నాయకురాలు బైరెడ్డి శంకరమ్మ ఆధ్వర్యంలో గురువారం నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ చేరికల కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో అయ్యలూరు గ్రామ వైఎస్సార్సీపీ మాజీ సర్పంచ్ తొట్టి ఎల్లయ్యతో పాటు ముఖ్య నాయకులు నారాయణ, నాగేశ్వరరావు, లింగమయ్య, ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు, దాదాపు 500 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజానుకూల విధానాలు, సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో పూర్తి విశ్వాసం నెలకొందని తెలిపారు . పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బైరెడ్డి శంకరమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో అయ్యలూరు గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, బుడ్డా శ్రీనివాస్ రెడ్డి, గంగవరం సంజీవ కుమార్ రెడ్డి, మౌలీశ్వర్ రెడ్డి, ఓబులేసు మరియు అయ్యలూరు గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 161 గృహాల మంజూరు.

**మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల.**



**బేతంచెర్ల సెప్టెంబర్ 24 ( నంది పత్రిక ).** పేద, మధ్య తరగతి కుటుంబా లకు, సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో, కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనపథకం ద్వారా అర్హత కలిగిన 161 మంది లబ్ధిదారులకు నూతన గృహాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంను బేతంచెర్ల పట్టణంలోని ఆర్ & బిగెస్ట్ హౌస్ లో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు గృహాల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సొంతింటి కల నెర వేరుతున్న 161 కుటుంబాలకు ఎమ్మెల్యే కోట్ల శుభాకాంక్షలు తెలిపారు. మంజూరైన గృహాలను నాణ్యతతో,వేగంగా నిర్మించుకునేలా అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు,బేతంచెర్ల సిఐ వెంకటేశ్వర రావు,బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ హరి ప్రసాద్,టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ & శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి బేతంచెర్ల పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మరియు పట్టణ, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉన్నవ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు ఘన నివాళి



**ఖాజీపేట:** ఖాజీపేట బస్టాండులో సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత ఉన్నవ లక్ష్మీనారాయణ, ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఉన్నవ లక్ష్మీనారాయణ 68వ వర్ధంతి సందర్భంగా, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజం, సాహిత్యం, సినీ సంగీత రంగాలకు వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, ఈ. మొహమ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా, బొమ్మలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయండి.

**స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్.**



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా తిరుపతి నగరంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధ్యక్షతన గురువారం 45 వ స్మార్ట్ సిటీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. ఈ సమావేశంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సిటీ ఆపరేషన్ సెంటర్ (సి.ఓ.సి.) బిల్డింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. స్మార్ట్ సిటీ ద్వారా చేపట్టిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, గ్లో గార్డెన్, వినాయక సాగర్ ప్రాజెక్టుల నిర్వహణపై చర్చించారు. బోర్డు సమావేశంలో కలెక్టర్, ఎస్పీ సుబ్బరాయుడు, తుడా వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్, గోవిందరావు, ఇంజనీర్-ఇన్-చీఫ్ ప్రభాకర్ రావు, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రొఫెసర్ బి.రామచంద్ర రెడ్డి, ప్రొఫెసర్ టి.రమాశ్రీ, కార్పొరేషన్ ఎగ్జామినర్ అకౌంట్స్ రామచంద్ర రెడ్డి, ఎస్.ఇ. శ్యాంసుందర్, ఈఈ రవి, జీఎం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో మరిచిపోయిన బ్యాగ్ అప్పగింత



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 24** ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన తెలుగు లీలావతి డోన్కు వచ్చేందుకు కొచ్చెర్వు గ్రామానికి చెందిన ఆటో (ఏపీ 21 టిజె 0618)లో ప్రయాణించారు. డోన్కు చేరుకున్న అనంతరం తన బ్యాగ్ను ఆటోలోనే మరిచిపోయారు. బ్యాగ్లో రూ.8,500 నగదు, మొబైల్ ఫోన్తో పాటు విలువైన వస్తువులు ఉన్నాయి. ఆటో డ్రైవర్లు సాంబ, శ్రీనివాసులు బ్యాగ్ను గుర్తించి డోన్ టౌన్ పోలీస్స్టేషన్లో అప్పగించారు. సీఐ ఇంతియాజ్ ఆదేశాల మేరకు లీలావతిని పోలీస్స్టేషన్కు పిలిపించి బ్యాగ్తో పాటు నగదు, మొబైల్ఫోన్, ఇతర విలువైన వస్తువులను ఆమెకు అప్పగించారు. నిజాయితీగా బ్యాగ్ను పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్లను పోలీసులు అభినందించారు.

## నూనెపల్లె మార్కెట్ యార్డు స్థలం లీజుపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి ఆగ్రహం...

**టీడీపీ కార్యాలయం కోసం మార్కెట్ యార్డ్ స్థలం ఎకరాకు నెలకు కేవలం రూ.85**

**నామమాత్రపు ధరకు ఏకంగా 99 సంవత్సరాలు లీజుకు కేటాయించడం దారుణం...**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )** ప్రజలకు మంచి చేస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్న కూటమి ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నూనె పల్లె వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలాన్ని అప్పనంగా లీజుకు తీసుకోవడం అధికార దుర్వినియోగం కాదా అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన రైతులకు సంబంధించిన మార్కెట్ యార్డు స్థలాన్ని టీడీపీ కార్యాలయం కోసం ఎకరాకు నెలకు కేవలం రూ.85 నామమాత్రపు ధరకు ఏకంగా 99 సంవత్సరాలు లీజుకు కేటాయించడం దారుణమని ఆయన మండిపడ్డారు. గతంలో 33 సంవత్సరాలుగా ఉన్న లీజు నిబంధనను మార్చి, కూటమి పెద్దలు ఏకంగా కేబినెట్లో 99 సంవత్సరాలకు లీజుకు ఆమోదం తెలపడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతుల ఆస్తులను పార్టీ కార్యాలయాలకు కట్టబెట్టడంలో కూటమి నేతల నిజాయితీ ఇదేనా అని ఆయన మీడియా ముఖంగా నిలదీశారు.

# అందరి సమన్వయంతో పనిచేస్తా

### -మండల ప్రత్యేక అధికారిగా వెంకటశివారెడ్డి బాధ్యతల స్వీకరణ

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని అందరూ అధికారుల సమన్వయంతో పనిచేస్తానని మండల ప్రత్యేకాధికారి వెంకట శివారెడ్డి అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వ ఉత్తుర్వుల మేరకు మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించానన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో కలసి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారానికి పనిచేస్తామన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ఏమైన ప్రజా సమస్యలు ఉంటే. అధికారులను సంప్రదించి పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఎంపీడీఓ మేరి సిబ్బందితో కలసి దుశ్శాలువలు, పూలమాలతో సన్మానించి ఆహ్వానం పలికారు.



# వర్షపు నీటితో జలమయం అవుతున్న బస్టాండ్, ఆర్&బి రోడ్డు.

### డ్రైనేజీ మార్గం సరిచేయకపోతే తీవ్ర నష్టం తప్పదు: మహమ్మద్ రఫీ.

**వెలుగోడు, సెప్టెంబర్ 24 (నంది పత్రిక):**వెలుగోడు మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. మండలంలో గురువారం నాటికి 43.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. వేల్పనూరు రస్తాలోని మంచినీళ్ల వాగు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు తెలుగుగంగ పంట కాలువ, రాళ్లవాగులకు వర్షపు నీరు వెలుగోడు గ్రామ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్, ఆర్అండ్ బి రోడ్డు మరియు పరిసర ప్రాంతాలు వర్షపు నీటితో మునిగిపోయాయి.తెలుగుగంగ పంట కాలువ పునర్నిర్మాణ పనులు రాళ్లవాగు మరియు ఆర్అండ్ బి రోడ్డు స్థాయి కంటే సుమారు ఒక మీటరు ఎత్తులో చేపట్టడం వల్ల వర్షపు నీరు వెళ్లే సహజ మార్గం మూసుకుపోయింది. దీంతో నీరంతా రోడ్డుపైకి, బస్టాండ్‌లోకి చేరి సీపీ నగర్ వరకు వరద ముప్పు పొంచి ఉండటంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముంపు సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల & ఆవాజ్ జిల్లా నాయకుడు మహమ్మద్ రఫీ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఎంపీడీవో గంధం మురారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్‌లకు వినతిపత్రం అందజేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్థల పరిశీలన చేసి, నీరు సులభంగా వెళ్లేలా డ్రైనేజీ మార్గాన్ని పునర్నిర్మించాలని, రాళ్లవాగులోని అడ్డంకులను తొలగించి ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఎన్ డి డి ప్రోగ్రాంను విజయవంతం చేయండి

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 24:** నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి హేమంతా సమీరా విజ్ఞప్తి చేశారు. గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శుక్రవారం జరిగే ఎన్ డి డి ప్రోగ్రాం పై ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరములు వరకు వయసు కలిగిన బాల బాలికలు అందరికీ శుక్రవారం ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం ప్రైవేటు అంగన్వాడి సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల కలిగే అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది కాబట్టి, ప్రజలందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.



# వరల్డ్ స్పేస్ వీక్ వేడుకలకు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

### సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు ఆహ్వానం.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )** అయ్యలూరు మెట్ట దగ్గర ఉన్న ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న 'వరల్డ్ స్పేస్ వీక్ - 2026' వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (ఎస్.డి.ఎస్.సి ఎస్.హెచ్ఏఆర్) (శ్రీహరికోట) శాస్త్రవేత్తలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్.డి.ఎస్.సి ఎస్.హెచ్ఏఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి మరియు వారి బృందం మంత్రిని కలిసి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుంచి 10 వరకు ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తారని . ఇందులో భాగంగా ఈ ఏడాది "రాకెట్ రివల్యూషన్" అనే ఇతివృత్తంతో ఎస్.డి.ఎస్.సి ఎస్.హెచ్ఏఆర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 06 నుంచి 08 వరకు నంద్యాల ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు, ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా అక్టోబర్ 07, 2026 ఉదయం 9:30 గంటలకు ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేయవలసిందిగా శాస్త్రవేత్తల బృందం మంత్రి ఫరూక్ ను కోరారు. ఈ ఆహ్వానంపై మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ, అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ ఆదిత్య , ఎస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు



# బూటకపు ప్రభుత్వాన్ని భూస్థాపితం చేద్దాం: మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

### - నంద్యాల మున్సిపాలిటీని కైవసం చేసుకుందాం

### - వైయస్సార్‌సీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే పిలుపు



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )** రాష్ట్రంలో కొనసాగుతున్న బూటకపు ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో భూస్థాపితం చేసి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నంద్యాల మున్సిపాలిటీని ఘనంగా కైవసం చేసుకుందామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు నుంచి 42వ వార్డు వరకు గల వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డులోనూ ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకోవాలని, వారి సమస్యలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న తప్పుడు హామీలను ఎండగట్టాలని కోరారు. ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి వైయస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేశం సుధకార్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ డా.శశికళారెడ్డి, రాష్ట్ర ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీ బొల్లెద్దుల రవికుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవి రమణ, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, నంద్యాల అంసెంబ్లీ చేనేత విభాగం అధ్యక్షుడు పద్మశ్రీ సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి తెలుగుదేశం నాయకులను ఉద్దేశించి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తెలుగుదేశం నాయకులు ఒక్క విషయం గుర్తుంచుకోండి.. మిగతా నియోజకవర్గాలు ఒక ఎత్తు అయితే, నంద్యాల వైయస్సార్‌సీపీ కార్యకర్తలు మరో ఎత్తు. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 175 నియోజకవర్గాల నుంచి పోలీసు బలగాలను, మంత్రులను, ఎమ్మెల్యేలను దించినా మన కార్యకర్తలు ఎదురునిలిచారు. ఆనాడు టీడీపీ నాయకుల గుండెల్లో గంటలు కొట్టేలా, గడగడలాడేలా చేశాం" అని గుర్తుచేశారు. గతంలోనే ఎవరికీ భయపడని నంద్యాల కార్యకర్తలు.. నేడు జరిగే ఈ ఎన్నికలకు ఏమాత్రం భయపడరని, మనల్ని భయపెట్టే శక్తి ఎవరికీ లేదని శ్రేణుల్లో అపారమైన ధైర్యాన్ని నింపారు. ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా, ఎన్ని అపనిందలు మోపినా వైయస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళ్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆయన నాయకత్వ స్ఫూర్తితో కార్యకర్తలందరూ రాబోయే ఎన్నికల్లో మరింత ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో...మాజీ కౌన్సిలర్లు జాకీర్, బాషీద్, లక్ష్మీనారాయణ, పున్నాశేషయ్య, వెంకట సుబ్బయ్య గౌడ్, వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎద్దు రవి, రామచంద్రుడు, యూనిస్, కిరణ్, అశోక్ రెడ్డి, ఆర్టీసీ భాస్కర్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, వెంకటరెడ్డి, తిక్కారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చల్లా సత్యం, మాబాష, డా.మనోజ్ కుమార్, వెంగలరెడ్డి, పైలట్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి మురళి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం.

**వెలుగోడు, సెప్టెంబర్ 24 (నంది పత్రిక):**వెలుగోడు మండలం బోయరేవుల గ్రామానికి చెందిన ప్రముఖ విద్యార్థి నాయకుడు, సమాజ సేవకుడు మురళి అకాల మరణం పట్ల మిత్రులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా జీవించిన మురళి సేవలను నిరంతరం గుర్తుంచుకునేలా, ఆయన జ్ఞాపకార్థం గురువారం స్వగ్రామమైన బోయరేవులలోని గోరుకంటి మురళి నివాసంలో ఘనంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించాం.నంద్యాల బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో మురళి మిత్రులు, బంధువులు మరియు స్థానిక యువకులు సుమారు 30 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. చిన్న వయస్సులోనే మరణించిన మురళి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా, రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని మిత్రులు పేర్కొన్నారు. రక్తదానం చేసిన యువతను, శిబిరాన్ని ఏర్పాటు చేసిన మురళి మిత్రబృందాన్ని గ్రామ ప్రజలు ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు, వైద్య సిబ్బంది, మురళి కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# శ్రీశైలం దేవస్థానంలోహుండీల లెక్కింపు



**శ్రీశైలం సెప్టెంబర్ 24(నంది పత్రిక)** (24.09.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 4,56,49,063/-లు నగదు రాబడిగా లభించింది.

కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 29 రోజులలో ( 26.08.2026 నుండి 23.09.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 79 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారం, 3 కేజీల 760 గ్రాముల వెండి లభించాయి.

అదేవిధంగా 823 - యుఎస్ఏ డాలర్లు, 515 యు.ఏ.ఇ దిర్హామ్స్, 93 - సింగపూర్ డాలర్లు, 10 ఇంగ్లాండు పౌండ్స్, 5 కువైట్‌దినార్లు, 45 కెనడా డాలర్లు, 50 ఆస్ట్రేలియా డాలర్లు, 20 - సౌదీరియాల్స్, 5 ఓమన్ రియాల్స్, మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి.



పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కోడె కాంతివర్ధిని, శ్రీ మేడా మురళీధర్, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కట్టా సుధాకర్‌రెడ్డిలు లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# డోన్‌లో హోంగార్డులతో అడిషనల్ ఎస్పీ సమావేశం



**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 24** పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో హోంగార్డులతో అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంగార్డుల సమస్యలు, ఆరోగ్య పరిస్థితులు, విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఇటీవల వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు హోంగార్డులు అందించిన సేవలను అభినందించారు. వారి సేవలకు జిల్లా ఎస్పీ సునీల్ శరన్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హోంగార్డులు సమన్వయంతో పనిచేయాలని, పోలీసు శాఖ నిబంధనలు, ఉన్నతాధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాద బీమా కింద హోంగార్డులకు రూ.2 లక్షల పరిహారం అందించే విధానం వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు హోంగార్డు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం అందజేస్తామని చెప్పారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చిన్ని కృష్ణ సూచించారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల ధర్నాకు బిఎస్పీ మద్దతు- గాడి అరుణ్ కుమార్, బి యస్ పి కర్నూలు జిల్లా ఇంచార్జ్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూల్ లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న ధర్నాలో బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధాన డిమాండ్లైన వేతనం 21 వేలు ఇవ్వాలి వీఆర్ఏల నుంచి నైట్ వాచ్మెన్, అటెండర్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులకు ఉన్న ప్రమోషన్ కోటాను 20% నుంచి 70%కి పెంచుతూ, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి. వీఆర్ఏల నుంచి వీఆర్వో పోస్టులకు ఉన్న ప్రమోషన్ కోటాను 30% నుంచి 70%కి పెంచుతూ, అర్థత కలిగిన వీఆర్ఏలకు వీఆర్వో ప్రమోషన్లు కల్పించాలి. రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలకు పెంచాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని 20 నెలల నుంచి 40 నెలలకు పెంచుతూ, సుమారుగా రూ. 5 లక్షలు ఇవ్వాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ కింద కనీసం రూ. 2,00,000/- చెల్లించాలి. విధి నిర్వహణలో మరణించిన లేదా పూర్తిగా అంగవైకల్యం చెందిన వీఆర్ఏల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం (కాంపెన్సేషన్) ఇవ్వాలి. ఇన్సర్వీస్లో మరణించిన వీఆర్ఏల కుటుంబంలో నామినీలకు ఇచ్చే కారుణ్య నియామకంలో వయోపరిమితిని 40 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలకు పెంచి, 50 సంవత్సరాల వయసు గల వారికి కూడా వీఆర్ఏలుగా నియమించే వెసులుబాటు కల్పించాలి. వీఆర్ఏలుగా రిటైర్ అయిన వారికి రూ. 20 లక్షలు వన్టైమ్ సెటిల్మెంట్గా ఇవ్వాలి. 2018 నుంచి 2024 వరకు రికవరీ చేసిన డీఏ మొత్తాన్ని తిరిగి వీఆర్ఏలకు చెల్లించాలి. పై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చని యెడల, బీఎస్పీ వీఆర్ఏలకు అండగా ఉంటుందని వారు చేసే ఏ ఉద్యమ కార్యాచరణకైనా బీఎస్పీ సిద్ధం అని గాడి అరుణ్ కుమార్ తెలియజేశారు.

# ప్రెస్ క్లబ్ కోసం... మార్కెట్ యార్డులో స్థలం కేటాయించండి....

### మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి...

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 24 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనె పల్లె వ్యవసాయ మార్కెట్ యార్డులో ఖాళీగా ఉన్న స్థలంలో మీడియా మిత్రులకు కూడా ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కోరారు. నూనెపల్లె మార్కెట్ యార్డులో నిరుపయోగంగా ఖాళీ స్థలం ఉందని అధికారులు నివేదికలు ఇచ్చారని గుర్తుకు చేశారు. టీడీపీ కార్యాలయానికి కేటాయించిన స్థలానికి నెలకు ఎకరాకు కేవలం 85 రూపాయలకు ఇచ్చారని, అదేవిధంగా ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని కేటాయించాలని ఆ స్థలానికి వెయ్యి కాకపోతే రెండు వేలు చెల్లించేందుకు జర్నలిస్టులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



# కర్నూల్ జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలి

### జిల్లా వ్యాప్తంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలి

### ఏపీ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం




**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు రెండు లక్షల దాకా రుణమాఫీ చేయాలని నష్టపరిహారం 50 వేల రూపాయలు చెల్లించాలని పశుగ్రాసం ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఉపాధి హామీ పథకముల కూలీల రోజువారి కూలీలు 700 రూపాయలు ఇవ్వాలని కోరుతూ గార్గేయపురం సచివాలయం 1. మరియు పడదంపాడు దగ్గర ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర సమితి సభ్యులు బి బి రాముడు వ్యవసాయ కార్మిక సంఘం కర్నూలు రూరల్ మండల కార్యదర్శి బత్తిన సురేంద్ర యాదవ్ .మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలని కోరుతూ అలాగే బ్యాంకుల్లో ఉన్న రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని పశువులకు ఉచితంగా పశు గ్రాసం పంపిణీ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల నిత్యవసర సరుకు ఉచితంగా పంపిణీ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రజలు వలసలకు వెళ్లకుండా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి రోజువారి కూలి 700 రూపాయలు చెల్లించాలని కోరడమైనది.

# యువతకు మెరుగైన వసతులు, అవకాశాలు కల్పించాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి యూత్ హాస్టల్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** యువతకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, వారిని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. యూత్ హాస్టల్ పునరుద్ధరణ పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో హాస్టల్ నిర్వహణ కమిటీ (హెచ్ఎంసీ), జిల్లా సలహా కమిటీ (డీఏసీ) సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూత్ హాస్టల్ పునరుద్ధరణ, అదనపు నిధుల సమీకరణ, విద్యుత్ రాయితీ, వికసిత్ భారత్ యువ నాయకుల సంభాషణ కార్యక్రమం, విద్యాసంస్థల్లో మై భారత్ విభాగాల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కడప యూత్ హాస్టల్ పునరుద్ధరణకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ రూ.80.46 లక్షలు మంజూరు చేసిందని ప్రాధాన్యత, ప్రణాళిక ప్రకారం.. సంబందిత నిధులను ఖర్చు చేయాల్సి ఉందని అధికారులకు సూచించారు. రోడ్లు, భవనాల శాఖ రూపొందించిన అంచనాల ప్రకారం పనులకు అవసరమైన అదనపు నిధులపై కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన అదనపు నిధులను సమకూర్చేందుకు వివిధ మార్గాలను పరిశీలించాలని, సంస్థల సామాజిక బాధ్యత నిధుల ద్వారా సహకారం పొందే అవకాశాలను కూడా చూడాలని కలెక్టర్ సూచించారు.యూత్ హాస్టల్ పునరుద్ధరణ పనులను దగ్గరుండి పర్యవేక్షించేలా నోడల్ అధికారిని నియమించాలని, పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.యూత్ హాస్టల్‌కు ప్రస్తుతం సాధారణ కేటగిరీలో విద్యుత్ బిల్లులు వస్తున్న నేపథ్యంలో రాయితీ విద్యుత్ పొందే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ బకాయిలపై కూడా సంబంధిత అధికారులతో చర్చించి తగిన పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.యువతలో ప్రతిభను వెలికితీసి, దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా వికసిత్ భారత్ యువ నాయకుల సంభాషణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతకు అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ క్విజ్ కార్యక్రమంపై కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 30లోగా యువత నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలు, విద్యాసంస్థల్లో మై భారత్ విభాగాలు లేదా స్వచ్ఛంద సేవా విభాగాలను ఏర్పాటు చేసి, ప్రతి సంస్థకు సమన్వయ అధికారులను నియమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం ఆయా యూనివర్శిటీలు, కళాశాలలు, విద్యాసంస్థల అధిపతులకు జిల్లా యంత్రాంగం



తరపున లేఖలు పంపాలని సూచించారు. యువతను స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు దేశ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేసి, జిల్లాలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారి దీపక్ జేమ్స్, జిల్లా ఉపాధి అధికారి సురేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, ఎల్డిఎం జనార్దనం, ఆర్ అండ్ బి ఎస్.ఈ. చంద్రశేఖర్, స్టెప్ సీఈవో రమేష్, సంబంధిత కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సాధకులకు యతులకు, సన్యాసులకు గౌరవప్రదమైన స్థానం

## దేవస్థానం నిర్ణయానికి సాధువుల హర్షం



**శ్రీశైలం సెప్టెంబర్ 24(నంది పత్రిక)** జ్యోతిర్లింగక్షేత్రం, మహాశక్తి పీఠమైన శ్రీశైల మహాక్షేత్రం సిద్ధస్థలంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధమైంది. కాగా ఇటీవల కాలం లో శ్రీశైల క్షేత్రంలో సాధువులను బయటకు పంపిస్తున్నారనే వార్త ప్రచారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై స్పందించిన దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు శ్రీశైలక్షేత్రంలో ఆధ్యాత్మిక సాధనకు ఎలాంటి ఇబ్బందులు కలిగించడం లేదని ప్రకటించారు. సాధకులకు, సాధువులకు, సన్యాసులకు ఎలాంటి ఇబ్బందులు వుండవని వారు పేర్కొన్నారు.

**ఈ ప్రకటనపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.** ఈ సందర్భంగా సమర్థ రామదాస స్వామి సంప్రదాయ శిష్య పరంపరలోని సురేష్‌ఆత్మారాం మహారాజ్, ప్రధానార్చకులు శివాలయం వారు మాట్లాడుతూ ఇటీవల వినవచ్చిన అపశ్రుతికి ఇక తెరపడిందన్నారు. ఆ అధ్యాయం ముగిసిందన్నారు. ఇక నుండి సాధువులకు గౌరవం దొరికేలా, వారి మాటకు విలువ కలిగేలా దేవస్థానంలో అవకాశం లభించిందన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల క్షేత్ర వైభవాన్ని ఇనుమడింపజేసే విధంగా, హిందుత్వ పరంగా, దైవిక పరంగా, సాధుసంతుల ఆరాధన పరంగా అందరూ ధర్మసంరక్షణార్థం తమవంతు ప్రయత్నం చేయాలన్నారు. ఇది స్వామివారి తరఫున, శ్రీ భ్రమరాంబిక అమ్మవారి తరఫున సూచనగా స్వీకరించాలని ఆయన అన్నారు. ఇంకా సాధుసంతుల ప్రతినిధులు మాట్లాడుతూ "ఈ సిద్ధక్షేత్రాన్ని మరింత ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చే విధంగా శ్రీశైలదేవస్థానం ధర్మకర్తలమండలి అధ్యక్షులు మరియు దేవస్థానం కార్యనిర్వహణాధికారివారు తీసుకున్న నిర్ణయం చాలా ఆనందదాయకమన్నారు. సాధుసంతులకు స్థానం ఏర్పాటు చేయడం క్షేత్రానికి శుభసూచకమన్నారు. క్షేత్రాలు అందరివి అని, వాటి పరిరక్షణ, పవిత్రత కాపాడటం అందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారివారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# శ్రీ అన్న (చిరుధాన్యాల) సాగుతో రైతులకు లాభదాయకమైన ఆదాయం

## ఆరోగ్యకరమైన ఆహారంలో చిరుధాన్యాలకు ప్రత్యేక స్థానం చిరుధాన్యాలు ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వ ప్రోత్సాహం జిల్లాలో చిరుధాన్యాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యకరమైన జీవనం రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఫ్రంట్‌లైన్ డెమోన్‌స్ట్రేషన్లు, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు : జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 24(నంది పత్రిక):-** ఆరోగ్యకరమైన ఆహారంలో చిరుధాన్యాలకు ప్రత్యేక స్థానం ఉందని, చిరుధాన్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా కలెక్టర్ చిరుధాన్యాల మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వారు తయారీ విధానాన్ని, చిరుధాన్యాల వల్ల లాభాలను ప్రత్యక్షంగా రైతులను ఉత్పత్తిదారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ మిషన్ లో భాగంగా హాల్ నందు నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి చిరుధాన్యాల మేళా, శ్రీ అన్న సామర్థ్య పెంపు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... .చిరుధాన్యాలు పోషక విలువలు కలిగిన సంప్రదాయ ఆహార పంటలని, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రజలు ఆరోగ్యం, పోషకాహారంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్న నేపథ్యంలో చిరుధాన్యాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**చిరుధాన్యాలకు శ్రీ అన్నగా ప్రత్యేక గుర్తింపు** అనేది సిరి సంపదలు, శ్రేయస్సు, ఆరోగ్యానికి ప్రతీకగా భావిస్తామని, పోషకాలు సమృద్ధిగా ఉండే చిరుధాన్యాలను అందుకే శ అన్నగా పిలుస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించవచ్చన్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సుమారు 70 వేల హెక్టార్లలో వరి, మరో 70 వేల హెక్టార్లలో జొన్న, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. పంటల వైవిధ్యాన్ని పెంచుతూ వరి సాగు విస్తీర్ణాన్ని క్రమంగా తగ్గించి, దాని స్థానంలో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, కంది, మినుము, పెసరతో పాటు నూనెగింజల సాగును ప్రోత్సహించాలని అన్నారు. దేశీయంగా నూనెగింజల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో తొలిసారిగా ఆయిల్ పామ్ సాగుతో పాటు వేరుశనగ, నువ్వుల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

**పోషకాహార లోపం నివారణకు చిరుధాన్యాలు** జిల్లాలో చిన్నారులు, గర్భిణీలలో పోషకాహార లోపం, వంటి సమస్యలను తగ్గించేందుకు గత రెండేళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం చిన్నారులు, గర్భిణీలలో రక్తహీనతను తగ్గించడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందనారు.

**ప్రాసెసింగ్, బ్రాండింగ్‌తో మెరుగైన మార్కెట్** చిరుధాన్యాలతో తయారు చేసే ఉత్పత్తులకు నాణ్యతతో పాటు ఆకర్షణీయమైన ప్యాకింగ్, బ్రాండింగ్, ప్రాసెసింగ్ కల్పించడం ద్వారా మార్కెట్ విలువను పెంచుకోవచ్చని తెలిపారు. స్థానిక మార్కెట్లతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు "అన్న" ఉత్పత్తులను తీసుకెళ్లేందుకు అవసరమైన అనుమతులు, జిల్లా యంత్రాంగం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా రైతులు, మహిళలకు చిరుధాన్యాల సాగు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

**ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి** భూసారం పెంపు, భూమిలో తేమను కాపాడటం, ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించడం కోసం రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, జీవ ఎరువులు, జీవామృతం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. జిల్లాలో సుమారు 50 వేల మంది రైతులు 50 వేల ఎకరాల్లో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిని విజయవంతంగా చేపట్టినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలు పాటిస్తూ, పంటల వైవిధ్యాన్ని పెంచి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. అన్న సాగు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు మెరుగైన ఆదాయ అవకాశాలను పొందేలా జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు 35 శాతం సబ్సిడీ** కేంద్ర ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహక పథకం కింద చిరుధాన్యాలు, ఇతర ఆహార ఉత్పత్తుల శుద్ధి యూనిట్ల ఏర్పాటుకు 35 శాతం సబ్సిడీ సదుపాయం ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**మూడు నెలల్లో 48 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు** గత



మూడు నెలల కాలంలో జిల్లా యంత్రాంగం, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్ డి ఎం ), బ్యాంకర్ల సమన్వయంతో జిల్లాలో 48 ఆహార శుద్ధి యూనిట్లు ప్రారంభమైనట్లు తెలిపారు.

**ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త** చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందడంతో పాటు, ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి యువత, మహిళలు, కుటుంబాలు ఎదగాలని అధికారులు సూచించారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" అనే ఆలోచనను ప్రోత్సహించడం ద్వారా కుటుంబ ఆదాయం పెరగడంతో పాటు స్థానికంగా మరిన్ని ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. చిరుధాన్యాల వినియోగాన్ని పెంచడంతో పాటు వాటి ఆధారంగా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ రంగాల్లో రైతులు, మహిళలు, యువత మరింతగా ముందుకు రావాలని తెలిపారు. చిరుధాన్యాలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. జొన్న, కొర్రలు, అరికలు, ఊదలు, సజ్జలు, రాగులు వంటి చిరుధాన్యాలు వివిధ రకాల పోషక విలువలను కలిగి ఉంటాయన్నారు. ఆర్ ఏ ఆర్ ఎస్ 1930 సంవత్సరం నుంచి జొన్నపై పరిశోధనలు కొనసాగుతున్నాయని, రైతుల అవసరాలకు అనుగుణంగా అధిక దిగుబడి, తెగుళ్లను తట్టుకునే, స్వల్పకాలిక మరియు పోషక విలువలు కలిగిన వివిధ రకాల చిరుధాన్య విత్తనాలను అభివృద్ధి చేసి విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులకు మరింత మెరుగైన ఆదాయం అందాలంటే గ్రామస్థాయిలోనే విలువ ఆధారిత కేంద్రాలను ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. రైతులు స్వయంగా లేదా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా సంఘాలు, స్థానిక పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ఫ్రంట్‌లైన్ డెమోన్‌స్ట్రేషన్లు, కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. చిరుధాన్యాల సాగు, విత్తన ఎంపిక, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వంటి అంశాల్లో రైతులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఎఆర్ఎస్ అసోసియేట్ డైరెక్టర్ జయలక్ష్మి, నంద్యాల డిడిఎ ఆర్.గంగాధర్ రావు, మెప్మా పిడి వెంకటదాసు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఎం వై.శ్రీనివాసులు, నాబార్డు డిడిఎం కార్తీక్, ఎల్డిఎం అయ్యపురెడ్డి, ఏపిఎఫ్పిఎస్ జోనల్ మేనేజర్ రవికిరణ్, రైతులు , స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనకు శ్రీకారం

## జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 24(నంది పత్రిక):-** నూతనంగా ఏర్పాటైన నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ (జడ్పీపీ) పరిపాలనా కార్యకలాపాలను ప్రారంభించనున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్ )గా ఈ నెల 25వ తేదీ ఉదయం 9.30 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుధాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని మండల్ రిసోర్స్ సెంటర్ భవనంలో నంద్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన అధికారిక కార్యకలాపాలకు శ్రీకారం చుట్టనున్నారు. నూతన జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో పరిపాలనా ప్రక్రియలు సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు సీఈఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహానంది మండల ప్రత్యేక అధికారిగా ఎస్. అబ్దుల్ రెహమాన్ బాధ్యతలు





**మహానంది సెప్టెంబర్ 24 (నంది పత్రిక):-** నంద్యాల జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు (ఏడి) ఎస్. అబ్దుల్ రెహమాన్ మహానంది మండల ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని స్వర్ణ సచివాలయాల ద్వారా ప్రజలకు స్థానిక సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులకు సకాలంలో చేరేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ముందుగా తిమ్మాపురం లోని ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేసిన ఏడి అబ్దుల్ రెహమాన్‌కు మహానంది ఎంపీడీవో మహబూబ్ దౌల, డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత,మరియు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెమళ్ల కుంటలో ఉచిత వైద్య సేవలు




**బండి ఆత్మకూరు నంది పత్రిక. సెప్టెంబర్ 24:** నంద్యాల ఇండస్ గుండె ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నెమళ్ల కుంట లో చెంచుగూడెం లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ శిబిరంలో ఈసీజీ బీపీ షుగర్ గుండెకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జహంగీర్ భాష మాట్లాడుతూ చెంచు కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా వైద్య సేవలకు దూరంగా ఉండే గిరిజన కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులు నిత్యం సమస్యలతో సహవాసం చేస్తుంటారని, చలికాలంలో వారు ఇబ్బందులు పడకుండా దోమతెరలు దుప్పట్లను అందించడం జరిగిందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగార్జున, కామిని ,ఆర్ఎంపి ఇమ్రాన్ భాష ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పక్రుద్దీన్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# కర్నూల్ జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలి

## జిల్లా వ్యాప్తంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు రెండు లక్షల దాకా రుణమాఫీ చేయాలని నష్టపరిహారం 50 వేల రూపాయలు చెల్లించాలని పశుగ్రాసం ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఉపాధి హామీ పథకముల కూలీల రోజువారి కూలీలు 700 రూపాయలు ఇవ్వాలని కోరుతూ పెద్దటేకూరు గ్రామ సచివాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏ కె ఎస్ కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలని కోరుతూ అలాగే బ్యాంకుల్లో ఉన్న రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల నిత్యవసర సరుకు ఉచితంగా పంపిణీ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రజలు వలసలకు వెళ్లకుండా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి రోజువారి కూలి 700 రూపాయలు చెల్లించాలి కరువు తీవ్రత దృశ్యాన్ని ఉంచుకొని అన్ని రకాల విద్యార్థులకు ఉచితంగా ఫీజులు చెల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుల్లన్న ఏపీ రైతు సంఘం పెద్దటేకరు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు భాష బోయ సంకలు కురువ రాముడు వెంకటరమణ ఆంజనేయ తదిత రైతులు కౌలు రైతులు పాల్గొనడం జరిగింది.



# ‘మన అంగన్‌వాడీమన బాధ్యత’తో పోషణ మాసం విజయవంతం చేయాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా కార్యక్రమాలు నిర్వహించాలి

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక:** జిల్లాలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి, ప్రజల్లో పోషకాహారంపై అవగాహనతో పాటు ఆచరణాత్మక మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో 9వ జాతీయ పోషణ మాసం నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలు కేవలం ప్రసంగాలు, అవగాహన సందేశాలకే పరిమితం కాకుండా ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు. ‘మన అంగన్‌వాడీమన బాధ్యత’ అనే ప్రధాన సందేశంతో సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్రంగా చేసుకుని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. పోషకాహార వంటకాల తయారీ, రుచి పరీక్షలు, పోషణ మేళాలు, సామూహిక భోజన కార్యక్రమాల ద్వారా కుటుంబాలు స్వయంగా నేర్చుకుని వాటిని ఇళ్లలో ఆచరించేలా చేయాలని సూచించారు. ఈ ఏడాది పోషణ మాసంలో ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాజా వేడి భోజనం, సమాజ భాగస్వామ్యం – జవాబుదారీతనం, పోషణతో పాటు బాల్య వికాసానికి ప్రారంభ ప్రేరణ, ప్రధానమంత్రి మాతృ వందన యోజన అంశాలపై ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు సన్నాహక కార్యక్రమాలు చేపట్టి ప్రచార సామగ్రి, మెనూ బోర్డులు, అవగాహన సామగ్రి సిద్ధం చేయాలని చెప్పారు. సెప్టెంబర్ 9న జిల్లా, ప్రాజెక్టు స్థాయిలో ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 10 నుంచి 15 వరకు ఆహార వైవిధ్యం, ప్రోటీన్‌పై, 16 నుంచి 21 వరకు తాజా వేడి భోజనంపై, 22 నుంచి 26 వరకు సమాజ భాగస్వామ్యం, జవాబుదారీతనంపై కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు పోషణ, బాల్య వికాసం, అక్టోబర్ 2 నుంచి 7 వరకు ప్రధానమంత్రి మాతృ వందన యోజనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, అక్టోబర్ 8న ముగింపు కార్యక్రమంతో పాటు నివేదికలు, విజయగాథలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కనీసం ఒక సమన్వయ సమావేశం, ఒక సామూహిక భోజన రుచి పరీక్ష, ఒక పోషక వంటకాల ప్రదర్శన, ఒక పోషణ మేళా, ఒక ప్రధానమంత్రి మాతృ వందన యోజన ప్రత్యేక నమోదు శిబిరం తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను రోజువారీగా జన ఆందోళన్ వేదికలో నమోదు చేయడంతో పాటు, ముఖ్య కార్యక్రమాలకు సంబంధించిన నాణ్యమైన ఛాయాచిత్రాలు, చిన్న వీడియోలను భద్రపరచాలని తెలిపారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, టీకాలు, రక్తహీనత పరీక్షలు, అవసరమైన పిల్లలను బాలల అభివృద్ధి కేంద్రాలకు పంపించడం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యాశాఖ 56 ఏళ్ల పిల్లలకు పాఠశాల సిద్ధత కార్యక్రమాలు నిర్వహించాలని, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సమన్వయ సమావేశాల్లో పాల్గొనాలని చెప్పారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు గ్రామసభల్లో అంగన్‌వాడీ సేవలపై సమీక్ష నిర్వహించడంతో పాటు పోషణ తోటలకు స్థలం, కంచె, నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు తల్లులు, గర్భిణులను పోషణ మేళాలు, పోషక వంటకాల ప్రదర్శనలకు భాగస్వాములను చేయాలని, అంగన్‌వాడీల్లో అందించే వేడి భోజనాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ తోటల పెంపకానికి విత్తనాలు, కూరగాయల కిట్లు, మునగ, బొప్పాయి మొక్కలు అందించాలని, పట్టణ స్థానిక సంస్థలు అంగన్‌వాడీల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సహకారంతో బొమ్మలు, పుస్తకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు నుంచి కనీసం రెండు ఉత్తమ విజయగాథలను ఎంపిక చేసి అక్టోబర్ 8లోగా జిల్లా నివేదికలో పొందుపరిచి రాష్ట్రానికి పంపాలని కలెక్టర్ తెలిపారు. పోషణ మాసం కార్యక్రమాలు జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడి రమాదేవి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, బాలల అభివృద్ధి పథకం అధికారులు, పర్యవేక్షకులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జెడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులకు ఘన సత్కారం



**వెలుగోడు సెప్టెంబర్ 24 నంది పత్రిక:** కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పదవీకాలం పూర్తి చేసుకున్న జెడ్పీటీసీ డి. అమీరూన్ బి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం. ఇలియాస్ ఖాన్‌లకు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. ప్రజాసేవకు గుర్తింపు: ఐదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వీరు అందించిన సేవలు ప్రశంసనీయమని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కొనియాడారు. ఘన సత్కారం: నాయకులు, అధికారులు కలిసి సన్మాన గ్రహీతలను పట్టు శాలువాలు, పూలమాలలు మరియు జెడ్పీ చారిత్రక భవన జ్ఞాపికలతో (మెమెంటోలు) ఘనంగా సత్కరించారు. కృతజ్ఞతలు: చైర్మన్, కలెక్టర్, జెడ్పీ అధికారుల సహకారానికి ధన్యవాదాలు తెలిపిన సన్మాన గ్రహీతలు.. పదవిలో లేకపోయినా ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు. అధికారులకు సూచనలు: ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసినందున అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించి, గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులు, జెడ్పీ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్ ఏ సుభాని ఉర్సు లో మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె సెప్టెంబర్ 24నందిపత్రిక** బనగానపల్లె పట్టణం పెట్రోల్ బంక్ కూడలి వద్ద కల జెండా వాలే సాహెబ్ మహబూబ్ –ఏ సుభాని ఉర్స్ సందర్భంగా పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ హుస్సేనీ సాహెబ్ ఖాద్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్స్ మహోత్సవ కార్యక్రమానికి గురువారం మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి హాజరు అయి స్వామి వారిని దర్శించుకొని పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకొనే మహబూబ్ – ఏ – సుభానీ ఉర్స్ మహోత్సవం బనగానపల్లె లో ప్రతి యేటా నిర్వహించడం ఆనవాయితీ కార్యక్రమం లో మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి,నారాయణ రెడ్డి,వెంకట సుబ్బయ్య,దేవుడు,రామ్ మోహన్ రెడ్డి , ముక్తార్,గౌండా కలాం,ఇక్బాల్, ఇర్ఫాన్, దాదావళి, బిసి కాలనీ షాషా వలి, మహమ్మద్ హుస్సేన్, మక్బూల్,తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు మేయర్ పదవి యాదవులకు కేటాయించాలి

### యాదవ జే ఏ సీ డిమాండ్

**కర్నూలు సిటీ నంది పత్రిక** యాదవ హక్కుల రాష్ట్ర పోరాట సమితి సంఘం నాయకుడు అయ్యన్న యాదవ్ అధ్యక్షతన యాదవ జేఏసీ ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్ మేయర్ పదవిని యాదవులకు కేటాయించాలని కర్నూలు కార్పొరేషన్ పరిధిలో మూడు లక్షల 50 వేల ఓట్లు ఉన్నాయని బీసీలలో అధిక అత్యధిక జనాభా గల కులం యాదవులవే అయినా ఇప్పటికీ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలైనా జడ్పీ చైర్మన్ గానీ, ఒక ఎంపీ పదవి కానీ, ఎమ్మెల్యే పదవి కానీ, మేయర్ పదవి పదవి కానీ కర్నూలు జిల్లాలో ఇవ్వలేదు కావున యాదవులను గుర్తించుకొని దృష్టిలో పెట్టుకొని పదవులు ఇవ్వాలని కూటమి తెలుగుదేశం పార్టీని కోరారు ఈ కార్యక్రమంలో యాదవ సోదరీ సోదరీమణులు అందరూ కలిసికట్టుగా మేయర్ పదవిని యాదవులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు డాక్టర్ బాల మద్దయ్య యాదవ్, సింధు నాగేశ్వరరావు యాదవ్, శేషు పని యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ వి నాగేశ్వరరావు యాదవ్, శ్రీధర్ యాదవ్, శేఖర్ యాదవ్, తిక్కన్న యాదవ్, విజయలక్ష్మి యాదవ్, పద్మావతి యాదవ్, సురేష్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## కల్లూరు మండల ప్రత్యేక అధికారిగా డా కె వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ



**కర్నూలు సీటీ నంది పత్రిక** కల్లూరు మండల ప్రజా పరిషత్ పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కర్నూలు ఆదేశాల మేరకు తదుపరి పరిపాలనా ఏర్పాట్లలో భాగంగా సెట్కూరు ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా కె వేణుగోపాల్‌ను కల్లూరు మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డా కె వేణుగోపాల్ గురువారం కల్లూరు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్‌కు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలను సమీక్షించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకున్నారు. ప్రత్యేక అధికారిగా మండలానికి సంబంధించిన పరిపాలనా కార్యక్రమాలు సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించనున్నారు. కల్లూరు మండలంలోని అన్ని శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారికి అవసరమైన సహకారం, సమన్వయం అందిస్తూ పరిపాలనా కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగేందుకు సహకరించాలని ఆయన సూచించారు.

## కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పత్తికొండ పట్టణ సమితి ఆధ్వర్యంలో మూడవసచివాలయం ముందు పార్టీ ప్రజాసంఘా ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది డిహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు ఆరు గురుదాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి రాజసాహబ్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి సురేంద్ర కుమారు పత్తికొండ పట్టణ సహాయ కార్యదర్శి ఎంకే సుంకన్న శ్రీనివాసులు ఏఐటియుసి నాయకులురంగన్న మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనమ్మ శాఖ కార్యదర్శిలు రవి శంకర్ నాగేంద్ర నాయకులు తలమారి రామాంజనేయులు రాముడు లతోపాటు మరి కొంతమంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# జిల్లా అధికారుల పరిధిలో ఎన్నికల రిజర్వేషన్లు : ఎంపిడిఒ.



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మరియు రిజర్వేషన్లకు సంబంధించి పూర్తిగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జరుగుతాయని ఎంపీడీఓ సి శివ మల్లేశ్వరప్ప పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గుర్తింపు మౌలిక వసతులకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారాన్ని జిల్లా అధికారులకు పంపినట్లు తెలియజేశారు. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల రిజర్వేషన్ ప్రకటించలేదని జిల్లా అధికారులు సైతం రిజర్వేషన్ల గురించి ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదన్నారు. ఎంపిడిఒ స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం ( మొదటి విడతలో పురపాలక (మున్సిపల్) ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత గ్రామీణ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలను చేపట్టే యోచనలో ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తుందన్నారు. ఆయా గ్రామాలలో చర్చించుకుంటున్న రిజర్వేషన్ల గురించి ఊహాగానాల సమాచారాన్ని ఆయన కొట్టి పారేశారు.

## విద్యా వ్యవస్థను, ఉపాధ్యాయులను అవమానిస్తే వైసీపీకి పుట్టగతులు ఉండవు: టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆధి కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** వైసీపీ నాయకులు రౌడీలను, గూండాలను ప్రోత్సహిస్తూ విధ్వంసం సృష్టించడమే వైసీపీ నైజం ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్లీ అరాచకం వైపు మళ్లించేందుకు కుట్రలుప్రశాంతంగా పురోగమిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్ళీ విధ్వంసం, అరాచకాల వైపు మళ్లించేందుకు వైసీపీ నాయకులు వ్యూహాత్మకంగా కుట్ర పన్నుతున్నారని కర్నూలు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆధి కృష్ణమ్మ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆమె ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ వైసీపీ తీరుపై మండిపడ్డారు మేగా డీఎస్సీపై జగన్ తప్పుడు ప్రచారం నిరుద్యోగులపై కుట్ర:రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీని కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించిందని గుడిసె ఆధి కృష్ణమ్మ తెలిపారు. ఏకంగా 16,164 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి చంద్రబాబు నాయుడి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీని కూడా సరిగ్గా నిర్వహించలేని వైఎస్ జగన్ ఇప్పుడు విమర్శించడం మంచిది కాదని హెచ్చరిస్తున్నాం.

## శుభ్రతను పాటించండి ఆరోగ్యవంతులుగా ఉండండి

### అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి




**బద్వేల్ సెప్టెంబర్ 24: (నంది పత్రిక):** శుభ్రతను పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకట్ రెడ్డి అన్నారు బద్వేల్ పట్టణంలోని శ్రీకృష్ణదేవ నగర్ లో ఫీవర్ లార్వా సర్వే పై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు శుభ్రత పై అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిని పడవేయించి శుభ్రతపై వారికి అవగాహన కల్పించడం జరిగింది . దోమల నివారించేందుకు ప్రతి ఇంట్లో స్ప్రెయిన్ చేయించడం జరిగింది . ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ దోమలు నివారించేందుకు దోమతెర శ్రేయస్కరం అన్నారు. దోమలను అరికట్టినప్పుడే మలేరియా చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాల వ్యాధి నివారణ అవుతుందన్నారు. జిల్లాలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందిస్తామన్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు సమృద్ధిగా ఉన్నాయని ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు ఖర్చు చేయవద్దని గాంధీనగర్ వైద్యాధికారి శరత్ చంద్ర, సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. 108, & 104 ద్వారా ప్రజల వద్దకె వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీరామయ్య వెంకటసుబ్బయ్య ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## కర్నూలు మండల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షురాలు, జెడ్పిటిసి,ఎంపీటీసీలకు ఘన సన్మానం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కర్నూలు మండల వైఎస్సార్‌సీపీ జడ్పిటిసి,అధ్యక్షుల, ఎంపీటీసీల పదవీకాలం పూర్తైన సందర్భంగా మండల అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మతో, కర్నూలు జెడ్పిటిసి ప్రసన్నకుమార్ పాటు మండలంలోని ఎంపీటీసీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, కర్నూలు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జి ఎస్వీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా, కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ప్రసన్నకుమార్,, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ నెహమియా, ఎంపీటీసీ సభ్యులు కృష్ణవేణి, జ్యోతిలత, బోయ హనుమంతు, ఆదాము శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎస్వీ మోహన్ రెడ్డి , డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ కుడా మాజీ చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో చాలా అభివృద్ధి పనులు కార్యక్రమాలు కోడుమూరు నియోజకవర్గంలో నిర్వహించామని వారు అన్నారు. కర్నూలు మండలం కోడుమూరు నియోజకవర్గంలో కీలకమైన మండలమని పేర్కొన్నారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వైయస్సార్ సిపి పార్టీ ప్రజా ప్రతినిధులు ఎంతో కృషి చేశారని వారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని వారు తెలియజేశారు. గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొంతలపాడు శ్రీనివాస రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు డి వాసు, రేమట సంపత్ కుమార్, కోడుమూరు నియోజవర్గం ప్రచార విభాగం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఎదురూరు వెంకటేశ్వర్లు, కోడుమూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, మాజీ సర్పంచ్ ఏసేపు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తేనె సురేష్, కర్నూలు మండల పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు సంపత్, ప్రసాదు, కర్నూల్ మండలం ఆర్టిఐ విభాగం అధ్యక్షులు శేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, దస్తగిరి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆజివుల్లా,మాజీ సర్పంచ్ విద్యాసాగర్, కేశవరెడ్డి, హనుమంతు, మల్లికార్జున, కృష్ణ, దావీదు, దామోదర్ నాయుడు, హనోకు ప్రభుదాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుమార్తెకు నీట్ పి జి లో అత్యుత్తమ ర్యాంకు



**బనగానపల్లె సెప్టెంబర్ 24నందిపత్రిక** బనగానపల్లె లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు నేట్లరామమోహనరెడ్డి కుమార్తె సాయి అనిల నీట్ (పీజీ) లో 720 మార్కులకు గాను 560 మార్కులు పొంది జాతీయ స్థాయిలో 1537 ర్యాంక్ సాధించినది ఈమె ఎం బి బి ఎస్ ను కర్నూలు మెడికల్ కాలేజీ లో చదివింది ఈ అమ్మాయి సాధించిన విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాద్యాయులు రామమోహన్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా శ్రీహరి గోపాల్



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా శ్రీ హరి గోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ఈ నెల 23వ తేదికి పూర్తి అయినందున 24వ తేదీ నుండి మండల పరిషత్ లకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్లు ఉత్తర్వుల మేరకు ఆళ్లగడ్డ మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ గా హౌసింగ్ పి.డి శ్రీ హరి గోపాల్ ను నియమించారు. ఆయనకు ఎంపిడిఓ నూర్జహాన్, సిబ్బంది పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

# సమష్టి కృషితోనే స్వచ్ఛమైన శ్వాస

**పొగాకు, వాయు కాలుష్యం, ఇంటి పొగకు దూరంగా ఉంటే శ్వాసకోశ సమస్యలను తగ్గించుకోవచ్చు**

**నేడు ప్రపంచ ఊపిరి తిత్తుల దినోత్సవం**

**డా ఎం చిరంజీవి రెడ్డి**
**కన్సల్టెంట్ ఇంటర్వేన్షల్ పల్మోనాలజిస్ట్**
**కిమ్స్ హాస్పిటల్స్, కర్నూలు**



కర్నూలు సిటీ నంది పత్రిక ప్రతి ఏడాది సెప్టెంబరు 25న ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. శ్వాసకోశ ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఊపిరితిత్తుల వ్యాధుల భారాన్ని గుర్తుచేయడం ఈ రోజు ప్రధాన ఉద్దేశం. వాయు కాలుష్యం అధికంగా ఉన్న నగరాలు, పొగాకు వినియోగం, ఇంట్లో వంట పొగకు గురికావడం వంటి సమస్యలు ఉన్న భారత్‌లో ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవానికి మరింత ప్రాధాన్యం ఉంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు. ప్రజారోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశం. ఊపిరితిత్తులను తరచూ 'నిశ్శబ్ద అవయవాలు'గా పిలుస్తారు. ఎందుకంటే వాటికి నష్టం జరుగుతున్నా ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చు. సమస్య తీవ్రమయ్యే వరకు చాలా మందికి విషయం తెలియదు. అందుకే వ్యాధి రాకుండా నివారించడం, ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన వైద్యం అందించడం గురించి అవగాహన కల్పించడమే ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం. సీఓపీడీ, ఆస్తమా, ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ (టీబీ), న్యూమోనియా వంటి వ్యాధులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనారోగ్యానికి, మరణాలకు కారణమవుతున్నాయి. వీటి భారంలో భారత్ సహా దక్షిణాసియా దేశాల వాటా గణనీయంగా ఉంది.

**వాయు కాలుష్యం:** వాహనాల పొగ, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాలు, నిర్మాణ పనుల దుమ్ము, రోడ్లపై ధూళి, కొన్ని ప్రాంతాల్లో పంట వ్యర్థాలను కాల్చడం వంటి కారణాలతో గాలి నాణ్యత దెబ్బతింటోంది. ముఖ్యంగా చలికాలంలో కొన్ని నగరాల్లో కాలుష్య సమస్య మరింత పెరుగుతుంది. గాలిలోని పీఎం 2.5, పీఎం 10 వంటి సూక్ష్మ కణాలు ఎక్కువ కాలం శరీరంలోకి వెళ్లడం వల్ల ఆస్తమా, బ్రాంకైటిస్, సీఓపీడీ వంటి శ్వాసకోశ సమస్యల ముప్పు పెరుగుతుంది. ఊపిరితిత్తులపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశం ఉంది. పొగతాగని వారు, చిన్నారులు కూడా కాలుష్యం వల్ల ప్రభావితమవుతున్నారు.

**ఇంటి పొగ కూడా ప్రమాదమే...** బయటి కాలుష్యంపై ఎక్కువగా చర్చ జరుగుతున్నప్పటికీ ఇంట్లో వంట చేసే సమయంలో వెలువడే పొగ కూడా ఊపిరితిత్తులకు హానికరం. కట్టెలు, పేడ, పంట వ్యర్థాలు వంటి బయోమాస్ ఇంధనాలను ఉపయోగించే ఇళ్లలో పొగ ఎక్కువగా ఏర్పడుతుంది. ఎక్కువసేపు ఇంట్లో ఉండే మహిళలు, చిన్నారులు దీని ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. వీలైన చోట్ల కట్టెలు, ఇతర ఘన ఇంధనాల స్థానంలో ఎల్పీజీ లేదా విద్యుత్ ఆధారిత వంట విధానాలకు మారడం ద్వారా ఇంటి లోపలి వాయు కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు.

**పొగాకు..** ప్రధాన శత్రువుసిగరెట్లు, బీడీలతో పాటు గుట్కా, ఖైనీ వంటి పొగలేని పొగాకు ఉత్పత్తుల వినియోగం కూడా ఆరోగ్యానికి హానికరం. పొగాకు ఊపిరితిత్తుల క్యాన్సర్, సీఓపీడీ వంటి వ్యాధులకు ప్రధాన నివారించగల ప్రమాద కారకాల్లో ఒకటి. "పొగతాగడం మానేయడం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోగల అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటి. ఇతరులు పొగతాగే సమయంలో వెలువడే పొగను పీల్చకుండా, ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు దానికి దూరంగా ఉండేలా చూడాలి.

**క్షయను నిర్లక్ష్యం చేయొద్దు...** భారత్‌లో క్షయవ్యాధి ఇప్పటికీ ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉంది. సరైన సమయంలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే టీబీ నయమవుతుంది. అయితే చికిత్సను మధ్యలోనే ఆపడం వల్ల వ్యాధి మళ్లీ రావడం, మందులకు లొంగని టీబీ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. టీబీ నిర్ధారణ అయిన వారు వైద్యులు సూచించిన మొత్తం చికిత్సా కోర్సును పూర్తిగా తీసుకోవడం అత్యంత ముఖ్యం. చికిత్స తర్వాత కూడా కొందరిలో ఊపిరితిత్తుల పనితీరుపై దీర్ఘకాలిక ప్రభావం ఉండవచ్చు.

**వృత్తి సంబంధిత కాలుష్యమూ ప్రమాదమే**మైనింగ్, నిర్మాణ రంగం, టెక్స్‌టైల్, తయారీ పరిశ్రమల్లో పనిచేసేవారు దుమ్ము, రసాయనాలు, వివిధ రకాల పొగలకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంది. సరైన రక్షణ పరికరాలు ఉపయోగించకపోతే సిలికోసిస్, న్యూమోకోనియోసిస్ వంటి వృత్తి సంబంధిత ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. పనిచేసే ప్రదేశాల్లో తగిన భద్రతా పరికరాలు ఉపయోగించడం, కాలుష్యానికి గురయ్యే సమయాన్ని తగ్గించడం అవసరం.

**ఊపిరితిత్తులను కాపాడుకోవడానికి ఏం చేయాలి?**

పొగాకుకు పూర్తిగా దూరంగా ఉండాలి: సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ వంటి అన్ని రకాల పొగాకు ఉత్పత్తులను మానేయాలి. పొగతాగే వ్యక్తుల నుంచి వచ్చే పొగను కూడా వీలైనంత వరకు నివారించాలి. కాలుష్యాన్ని గమనించాలి:

బయటకు వెళ్లే ముందు గాలి నాణ్యత సూచీ (ఏ క్యూ ఐ )ని పరిశీలించడం మంచిది. కాలుష్యం అధికంగా ఉన్న రోజుల్లో బయట శారీరక వ్యాయామాన్ని తగ్గించి, అవసరమైతే సరైన విధంగా అమర్చుకున్న ఎన్ 95 మాస్క్ ఉపయోగించవచ్చు. ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచాలి: కిటికీలు, వెంటిలేషన్ సరిగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే, ముఖ్యంగా అధిక కాలుష్య సమయంలో ఎయిర్ ప్యూరిఫయర్‌ను ఉపయోగించవచ్చు. అయితే ఇంట్లో మొక్కలు పెంచడం ఒక్కటే వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి సరిపోదు.

**వ్యాయామం..** శ్వాసాభ్యాసం

రోజువారీ శారీరక వ్యాయామం మొత్తం ఆరోగ్యంతో పాటు శ్వాసకోశ ఆరోగ్యానికీ ఉపయోగపడుతుంది. నడక, సైక్లింగ్ వంటి వ్యాయామాలను వయసు, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా చేయాలి. ప్రాణాయామం, లోతైన శ్వాసాభ్యాసాలు వంటి పద్ధతులు కొందరికి శ్వాసపై నియంత్రణ, విశ్రాంతి పొందడంలో సహాయపడవచ్చు. అయితే ఇప్పటికే ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారు వైద్యుల సలహాతో వ్యాయామాలు చేయడం మంచిది.

**టీకాలు.. పరీక్షలు ముఖ్యం**ఫ్లూ, న్యూమోకోకల్ వ్యాధులకు సంబంధించిన టీకాలు ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారు, ఇతర ప్రమాదం ఉన్నవారికి ఉపయోగపడవచ్చు. ఎవరికి ఏ టీకా అవసరమో వైద్యుల సలహా తీసుకోవాలి. దీర్ఘకాలంగా దగ్గు, ఆయాసం లేదా ఇతర శ్వాసకోశ లక్షణాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించాలి. అవసరాన్ని బట్టి స్పైరోమెట్రీ, ఛాతీ ఎక్స్‌రే వంటి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది.

**ఆహారం, నీరూ ముఖ్యమే**పండ్లు, కూరగాయలు, గింజలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. తగినంత నీరు తాగడం వల్ల శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుకోవచ్చు. అయితే ఏదైనా ప్రత్యేక ఊపిరితిత్తుల వ్యాధికి ప్రత్యేక ఆహారం అవసరమైతే వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవాలి.

**సమష్టి కృషితోనే స్వచ్ఛమైన శ్వాస** భారత్‌లో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలంటే వ్యక్తిగత జాగ్రత్తలతో పాటు సమాజం, ప్రభుత్వ స్థాయిలోనూ చర్యలు అవసరం. వాయు కాలుష్య నియంత్రణ, పొగాకు వినియోగాన్ని తగ్గించడం, స్వచ్ఛమైన వంట ఇంధనాల అందుబాటు, క్షయ నిర్మూలన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం వంటి చర్యలు కీలకం. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన గాలిని పీల్చే అవకాశం ఉండాలి. ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా మనం తీసుకోవాల్సిన ముఖ్యమైన సంకల్పం ఇదే. కాలుష్యం, పొగాకు, అంటువ్యాధులు, వృత్తిపరమైన ప్రమాదాల నుంచి ఊపిరితిత్తులను కాపాడుకుంటే.. జీవితాంతం సులభంగా, ఆరోగ్యంగా శ్వాస తీసుకునే అవకాశం మెరుగుపడుతుంది.

## ఏపీడీపీఎంఎస్ హెల్ప్‌డెస్క్ ప్రారంభం

**నగరపాలక కార్యాలయంలో ప్రారంభించిన కమిషనర్ చల్లా ఓబులేసు**

**భవన యజమానులు, దరఖాస్తుదారులు, ఆర్కిటెక్ట్‌లు, ఎల్‌టీపీలకు సేవలు**




కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏపీడీపీఎంఎస్ హెల్ప్‌డెస్క్‌ను గురువారం కమిషనర్ చల్లా ఓబులేసు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ అనుమతులు, డీపీఎంఎస్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవన యజమానులు, దరఖాస్తుదారులు, ఆర్కిటెక్ట్‌లు, ఎల్‌టీపీలు డీపీఎంఎస్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, సంబంధిత పనులు త్వరితగతిన పూర్తయ్యేలా హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఇంచార్జీ డిసిపి శబ్బం శాస్త్రీ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష,సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఆర్డీవో చంద్రమోహన్



బద్వేల్, సెప్టెంబర్ 24 (నంది పత్రిక): బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆర్యవైశ్య వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ వినాయకుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్డీవో చంద్రమోహన్‌కు ఘన స్వాగతం పలికి, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీర్వాదాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి



కర్నూల్ సిటీ నంది పత్రిక అక్టోబర్ 3వ తేదీన కర్నూల్ నగరంలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా నిర్మాణ మహాసభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు పిలుపునిచ్చారు గురువారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు నిర్మాణ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా శ్రీరాములు శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నాయి తప్ప నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలా చేయలేని పక్షంలో నెలకు 3,000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇచ్చిన మాట నిలబెట్టుకో లేదన్నారు ముఖ్యంగా కర్నూల్ జిల్లాను పారిశ్రామిక హబ్బు చేస్తామని, స్థానిక యువత ఉద్యోగాలు కల్పిస్తామని రైతుల నుండి వేల ఎకరాలు భూములు లాక్కొని యువకులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని వారు మండిపడ్డారు, అదేవిధంగా కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు ఆలోచించకపోవడం బాధాకరమన్నారు కూటమి ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతున్న కర్నూలు జిల్లా యువకులకు ఉద్యోగాలు కావాలంటే ఓర్వకల్లు పారిశ్రామిక హుబ్ లో స్థానిక యువతకే 70% ఉద్యోగాలు కల్పించే నిజంగా జీవో తీసుకురావాలని హైకోర్టు సాధన కోసం భవిష్యత్ ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి అక్టోబర్ మూడవ తేదీన కర్నూలు జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలు వేదిక కానున్నాయి కావున ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో యువతి పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు చంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## పోరుమామిళ్ల ఎస్సైగా విద్యాసాగర్ బాధ్యతలు

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 24 (నంది పత్రిక ): పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా విద్యాసాగర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.ఎస్సై విద్యాసాగర్ గతంలో కడప జిల్లాలోని దువ్వూరు, బి.మఠం, కమలాపురం, కొండాపురం, ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్లలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పోలీస్ శాఖలో పనిచేసిన అనుభవంతో ప్రస్తుతం పోరుమామిళ్ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ పోరుమామిళ్ల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చినప్పుడు నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మరోవైపు ఇప్పటివరకు పోరుమామిళ్ల ఎస్సైగా విధులు నిర్వహించిన పి. హనుమంతు కలసపాడు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విద్యాసాగర్ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన విద్యాసాగర్‌కు స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## అంగన్వాడీలకు వేతనాలు పెంచండి

**ఏఐటియుసి, సిఐటియు**



కర్నూల్ సిటీ నందిపత్రిక అంగన్వాడీ లకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాల రూరంలో ఉన్న అంగన్వాడీలకు వాళ్ల కుటుంబ సభ్యులకు అమలు చేయాలని, పెండింగ్ మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని, సెంటర్లు మెర్జ్ చేసిన మినీ సెంటర్ కి వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని , హెల్పర్ల ప్రమోషన్ల కు 5 సంవత్సరాల సీనియారిటీ ని రద్దు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఐసిడిఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారి కి సి ఐ టి యు, ఏఐటీయూసీ , రాష్ట్ర నాయకత్వం కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది.. ప్రిన్సిపల్ సెక్రటరీ సెక్రటరీ వేతనాలు పెంపు , సంక్షేమ పథకాల అమలు విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. వినతి పత్రం ఇచ్చిన వారిలో కె .సుబ్బరావమ్మ,జె .లలితమ్మ,కె . ప్రేమ,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## మిద్దె నాగార్జున హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, నంది పత్రిక ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 18వ తేదీ రాత్రి ఆళ్లగడ్డ పట్టణం చింతకుంట చెందిన మిద్దె నాగార్జున ను నరికి చంపిన కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వి. రమణ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో ముద్దాయిలను కనపరిచి ఆయన మాట్లాడుతూ ఈ దినము కాశింతల గుడి దగ్గర అరెస్ట్ నేరంలోని ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన మూడు వేట కొడవళ్ళను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే కేసు దర్యాప్తు లో ఉందని ఇంకా కొంత మంది ముద్దాయిలు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. రిమాండ్ నిమిత్తం ముద్దాయిలను కోవెలకుంట్ల కోర్టుకు పంపించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ ఎస్ ఐ రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డోన్ డిగ్రీ కళాశాలలో పీసీపీఎన్‌డీటీ చట్టంపై అవగాహన

డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 24 అధికారుల ఆదేశాల మేరకు డోన్ డిగ్రీ కళాశాలను డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రాఘవేంద్ర గౌడు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతికి అధికార పత్రాన్ని అందజేశారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో లింగ నిష్పత్తి సమానంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ అంశంపై ఐదు నిమిషాల నిడివితో షార్ట్‌ఫిల్మ్‌లు రూపొందించి అధికారులకు పంపాలని, ఉత్తమంగా ఎంపికైన చిత్రానికి అవార్డు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుమలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం సిఆర్టీ ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలి:-

**జవహర్ నాయక్ (గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు)**



నంది పత్రిక ఆత్మకూరు - నంద్యాల జిల్లాలోని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనచేసే సిఆర్టీ(సి ఆర్ టి )ఉపాధ్యాయులకు జూన్-12 నుంచి ఇప్పటి వరకు గత నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని, జీతాలు ఇవ్వండి మహాప్రభో అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. గురువారం నాడు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేసే సిఆర్టీ(సి ఆర్ టి)ఉపాధ్యాయులకు జూన్-12 నుంచి ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదని, మిగతా జిల్లాలలో సిఆర్టీ ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చారని, మన జిల్లాలో రెగ్యులర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి లేకపోవడంతో ఇంతవరకు జీతాలు అందలేదని అన్నారు. జీతాలు రాకపోవడంతో నిత్యావసర వస్తువుల పెరుగుదల, కుటుంబ పోషణ,,విద్యార్థుల చదువులు, వైద్యం ఖర్చులతో సతమత మవుతున్నారని, రెగ్యులర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని నియమించాలని, సిఆర్టీ ఉపాధ్యాయులకు జీతాలు వేంటనే చెల్లించాలని ఆయన అధికారులను కోరారు.

## వంద శాతం ఇంటింటి చెత్తసేకరణే లక్ష్యం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**విఫలమైతే సానిటరీ ఇన్‌స్పెక్టర్లదే బాధ్యత**

కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరంలో వంద శాతం ఇంటింటి చెత్తసేకరణే లక్ష్యంగా పారిశుద్ధ్య విభాగ యంత్రాంగం పనిచేయాలని, అందుకు అనుగుణంగా పిన్ పాయింట్ ప్రోగ్రామ్‌ను పక్కాగా రూపొందించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం ఆయన చల్లా కాంపౌండ్, 5 రహదారుల కూడలి, వడ్డేగిరి, పార్క్ రోడ్డు, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్ని పనులు ఉన్నా తొలి ప్రాధాన్యత ఇంటింటి చెత్తసేకరణకే ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా ఇంటింటి నుంచి చెత్తను సేకరించినప్పుడే నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. వంద శాతం ఇంటింటి చెత్తసేకరణలో విఫలమైతే అందుకు సంబంధిత సానిటరీ ఇన్‌స్పెక్టర్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# కోడుమూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి

## కరువు మండలాలను ప్రకటించి కరవు సహాయక చర్యలకై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల డిమాండ్!

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కరువు నివారణ పై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి! వర్షాలు లేక రైతులు, వ్యవసాయ కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కరువు నివారణ పై రాష్ట్ర ప్రభుత్వం పట్టీ,పట్టనట్లుగా వ్యవహరిస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హితవు పలికారు. వ్యవసాయ కార్మిక,రైతు, చేతి వృత్తిదారులు,కౌలు రైతుల సంఘాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో గ్రామ సచివాలయం ముందు జరిగిన ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి రాముడు నాయకత్వం వహించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆవుల శేఖర్ మాట్లాడుతూ రైతులు తమ చెమటను దార బోసి పెట్టుబడి పెట్టారని, పెట్టిన పెట్టుబడి చేతికి రాకపోతే అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు మండలాలను ప్రకటించి తక్షణ సహాయ చర్యలు చేపట్టకపోతే రైతులు,వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. రైతుల పొలాల్లో పనులు లేనందువల్ల వ్యవసాయ కూలీలు గ్రామీణ ప్రాంతాలు వదిలి ఇతర ప్రాంతాలకు తమ పిల్లలను తీసుకొని వలసలు వెళ్తున్నారని, ఉపాధి హామీ పనులు సకాలంలో పెట్టి వలసలు ఆపవలసిన ప్రభుత్వం, ఆ వైపుగా ఆలోచన చేయకపోవడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు వ్యవసాయ కూలీలపై ప్రేమ ఉన్నట్టా, లేనట్టా అని ఆయన నిలదీశారు. గోరుచుట్టపై రోకటి పోటు లాగా ఒకవైపు రైతులు వేసిన పంట చేతికి రాక దిగాలుగా ఉంటే, వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇబ్బంది పడుతుంటే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.రైతులు పండించి మార్కెట్ కి తీసుకు పోతే తక్కువ ధరకు కొనుగోలు చేసి దళారులు,వ్యాపారులు లబ్ధి పొందుతున్నారని, మార్కెట్లో నిత్యవసర వస్తువుల విపరీతంగా రోజు,రోజుకు పెరిగిపోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు పూనుకోవడం లేదన్నారు. రైతులకు ఎకరాకి 25వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, పంటల బీమా పరిహారాన్ని తక్షణమే వర్తింపజేయాలని, వ్యవసాయ కూలీలు, రైతులకుచేతి వృత్తి దారులకు, కౌలు రైతులకు నెలకు 10,000 కరవు పెన్షన్లు అందించాలని, ఉచిత బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాప్ ల ద్వారా అందించాలని, ఉపాధి హామీ పనులు కల్పించి ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని, ఉపాధి హామీలో రోజు కూలి 700 రూపాయలు ఇవ్వాలని, కరవు నెలకొన్న దృష్ట్యా ప్రతి ఉపాధి హామీ కూలికి 200 పని దినాలు కల్పించాలని,కౌలు రైతులకు కూడా పంట నష్టపరహారం ఇవ్వాలని, పట్టణ ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దుచేసి, ఫీజు రీయింబర్స్మెంట్ చేయాలని,పశువులు, మూగజీవాలకు పశుగ్రాసం, త్రాగునీరు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి రాజు వ్యవసాయ కర్ష సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కరువు తీవ్రంగా ఉందని చాలా గ్రామాల్లో త్రాగడానికి కూడా నీరు సరిగా లేదని, జిల్లాకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆయన తనయుడు లోకేష్ చాలా సందర్భాల్లో వచ్చినప్పటికీ కరువు సమస్యపై మాట్లాడకపోవడం చాలా విడ్డూరమని అన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు హంద్రీనీవాలో నీరు పారుతున్నప్పటికీ



ఏ ఒక్క రైతుకు ఆయకట్టు కింద ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని అన్నారు. కర్నూలు జిల్లాలో వేదవతి గురు రాఘవేంద్ర, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు పంట పండించుకోవడానికి సస్యశ్యామలంగా నీరు దొరుకుతుంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టులు నిర్మించకుండా, కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టు పని పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి శేష్ కుమార్ మాట్లాడుతూ కోడుమూరు మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని, కోడుమూరు పట్నం తో పాటు గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, కరువు బాడ్ నుండి రైతులను, వ్యవసాయకూలీలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని రేషన్ కార్డులు పెన్షన్లు అందరికీ అందకుండా చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శివ, వ్యవసాయ కార్మిక సంఘం కోడుమూరు మండల కార్యదర్శి ఈశ్వర ఆచారి, తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం గ్రామ సచివాలయం కార్యదర్శికి మెమొరాండాన్ని అందజేయడం జరిగిందని శేష్ కుమార్ తెలిపారు.

# పాంపల్లె సంజీవపై దాడికి నిరసనగా ధర్నా



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, నంది పత్రిక** చందలూరు గ్రామానికి చెందిన పాంపల్లె సంజీవ కుమార్ పై దాడికి నిరసనగా మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెన్నం సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం ఆళ్లగడ్డలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవ కుమార్ ను కులం పేరుతో దూశించి, దాడి చేసి ఆత్మ హత్యా ప్రయత్ననికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సంజీవకుమార్ కు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి డిఎస్పి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గుర్రం సామేలు, నాదెండ్ల కర్ణాకర్, గుర్రం ప్రభాకర్, అల్లోలి ఓబులేసు, గాలి పోతుల వెంకటేశ్వర్లు, దశ్మి ప్రసాద్, దేగల చిన్న రాయుడు, గోసానందు ఓబులపు, ప్రవీణ్ కుమార్, రాయలసీమ మహిళా అధ్యక్షురాలు ఒంటెల దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్, మేయర్, జడ్పీటీసీ స్థానాలలో ఏది ఏకగ్రీవం కానివ్వం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం
## కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం
## కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఏర్పాటు
## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ



**కర్నూలు సిటీ నంది పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి దీటుగా ఎదుర్కోవాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఏర్పాటు పై జరిగిన సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎన్నికల కమిటీ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు ని చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా నాయకులు, కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు సభ్యులుగా ఉంటారని స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు కమిటీ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ అభ్యర్థులకు నాయకులు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని కోరారు. వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయవచ్చని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎన్నికల కమిటీ జిల్లా చైర్మన్, ఎం సుధాకర్ బాబు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఆదోని కాంగ్రెస్ నాయకులు దిలీప్ ఢోకా, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ మారుతీ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిత్ రాయల్, మంత్రాలయం గోవర్ధన్ రెడ్డి కర్నూల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అలీ ఖాన్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, గూడూరు కాంగ్రెస్ నాయకులు బండిరాజు, అలెన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జి వెంకట స్వామి, షేక్ మాలిక్, కే రాఘవేందర్ రెడ్డి, జాన్ సదానందం, సాయినాథ్ విజయభాస్కర్, ఐ ఎన్ టి యు సి, కర్నూలు ఇంచార్జ్ ఏ రాజేంద్రప్రసాద్, యు శేషయ్య, చిన్న స్వామి, ప్రభాకర్, రిజ్వాన్, హుస్సేన్ మొదలగువారు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు మోకాళ్ల పై నిరసన



**శిరివెళ్ల :(నంది పత్రిక)** మండల కేంద్రంలోని రెవెన్యు కార్యాలయం ఎదుట వి ఆర్ ఏ లు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర రెవెన్యూ సహాయకుల సంఘం జేఏసీ పిలుపుమేరకు వారు గత కొద్ది రోజుల నుండి ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేస్తూ పే స్కేలు అమలు చేయాలని, నామిని విఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, వన్ టైం సెటిల్మెంట్ గా గ్రేడ్ 2 పదోన్నతి కల్పించాలని అటెండర్, నైట్ వాచ్మెన్, డ్రైవర్ పోస్టుల ప్రమోషన్ కోట 70% పెంచాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా ఎండింగ్ లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాములేటి, ఉపాధ్యక్షులు మాలి, కార్యదర్శి ముని ట్రెజరీ మస్తాన్, చెన్నూరు తిరుపాలు కోనేటి తిరుపాలు, సాహెల్,టీ. సాగర్ ,తదితర వీఆర్ఏలతో పాటు సుమారు 30 మందికి పైగా వి ఆర్ ఎ లు ధర్నాలో పాల్గొని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనను ఉధృతం చేశారు.

# ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడి ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ




**కర్నూల్ సిటీ నంది పత్రిక**కర్నూలు జిల్లా పత్తికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఆవుల సోమన్న ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పరమహంస , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా పత్తికొండ పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆవుల సోమన్న ఎస్సీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బీజేపీలో ఎస్సీ మోర్చా కీలకమైన విభాగమని, ఎస్సీ వర్గాల సంక్షేమం, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.ఎస్సీ వర్గాల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.కొత్తగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆవుల సోమన్న ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆవుల సోమన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎస్సీ మోర్చాను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ గారు,రాష్ట్ర బిల్డింగ్ కమిటీ చైర్మన్ విట్టా రమేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతీ ,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆవుల రమేష్ ,జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్,జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ నవీన్, ఆలూరు మండల అధ్యక్షులు కురువ బొగ్గురు బసవరాజు మరియు బీజేపీ నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, యువత, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలి

## 174 జీవోను రద్దు చేయాలి.
## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్త లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలు ప్రకటించిందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. గురువారం కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో 174 జీవో అర్హులైన పేదలకు అడ్డంకిగా మారిందని ఆ జీవో రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ విద్యుత్నినియోగం 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలని మున్సిపల్ ప్రాంతాల్లో వేయి చదరపు అడుగుల కంటే ఎక్కువ బిల్డ్ అప్ ఏరియా కలిగిన సొంత ఇల్లు ఆస్తి ఉండకూడదు నాలుగు చక్రాల వాహనము ఉండకూడదని మూడు ఎకరాల కంటే తక్కువ బాగానే ఉండకూడదని బాగానే భూమి మూడు ఎకరాల కంటే తక్కువగా ఉండాలని 174 జీవోలో పేర్కొనడం బాధాకరమన్నారు దారిద్రలేక కొద్దిగా ఉన్న ప్రతి పేదవాడికి పెన్షన్ మంజూరు చేయాలని లేని పక్షంలో కర్నూలు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది బోయక్రాంత్ నాయుడు ఆదేశాల మేరకు ఆందోళన చేస్తామని మీసాల సుమలత హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్ శర్మ నాగేంద్ర మునీర్ నాగప్ప బోయ బిసమ్మ నారాయణమ్మ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉలిందకొండ గ్రామ తాగునీటి సమస్యపై అధికారుల హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమణ

## హామీని అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
## సి పి ఎం మండల కమిటీ



**కర్నూలు సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో తలెత్తిన తాగునీటి సమస్య పరిష్కారానికి గత ఐదు రోజులుగా ఉద్యమాన్ని ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. మొదటిరోజు వెయ్యి మందితో సంతకాల సేకరణ చేసి మూడు రోజులపాటు నిరసన దీక్షలు చేశారు. అధికారులు ప్రజాప్రతి నిదులు పట్టించుకోకపోగా 5వ రోజు రోడ్డుపై బైఠాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన రాస్తారోకో అధికారులు వచ్చి హామీ ఇచ్చిన తర్వాత తాత్కాలికంగా ఆందోళన విరమించారు. రాస్తారోకో దగ్గరికి కల్లూరు మండల పరిషత్ అధికారి ఎం శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ డి ఇ అమల, ఏ ఇ బి సతీష్ వచ్చి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం మండల నాయకులు కె మధు మాట్లాడుతూ నాలుగు రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి. ప్రతి రెండు రోజులకోసారి తాగునీరు అందించాలని అధికారులను కోరారు. అధికారులు ఖచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. హామీని అమలు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం కల్లూరు మండలం కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎస్ రాజు, ఓ రాజు, శివ, లింగన్న, పూలరంగడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిసెంబర్ 1,2,3 తేదీలలో "చలో ఢిల్లీ" జయప్రదం చేయండి

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 23 . (నంది పత్రిక ):**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో కార్మికులను చేసేటువంటి విధానాలను తీసుకువస్తూ కార్మికులకు నష్టం కలిగించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అని వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా కార్మికులకు కనీస వేత నం 42వేలు, స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ దేశవ్యాప్తంగా డిసెంబర్ ఒకటి రెండు మూడు తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం మెడల ను వంచి కార్మికుల సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు కార్మికులంతా ఐక్యమై ఢిల్లీకి కదలి రావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. స్థానిక నరసింహయ్య భవన్లో సిఐటియు నంద్యాల జిల్లా వర్షాపు నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ కు సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా నాయకులు ఎల్లయ్య, కే మహమ్మద్ గౌస్ బాల వెంకట్, పి వెంకట్ లింగం, తిరుపతయ్య,నిర్మలమ్మ రామ్ నాయక్,రణధీర్ రామాంజనేయులు వీరితోపాటు జిల్లాలోని 29 మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు కావస్తుందని పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికులు బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు సివిల్ కోడ్ లుగా మార్పు చేసి కార్మికులను నయా బానిసలుగా చేసి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేయడం జరిగిందని కార్మికులకు యాజమాన్యం ఇవ్వాల్సిన హక్కులను అడిగేందుకు అవకాశం లేకుండా చేసిందని అడిగితే ఉద్యోగాల నుంచి తొలగించే విధంగా యాజమాన్లకు అనుకూలంగా ఈ చట్టాలు ఉన్నాయని,వెంటనే వాటిని రద్దు చేయాలని అదేవిధంగా సంవత్సరంలో కార్మికుల వేతన సవరణల కోసం కమిటీ ఏర్పాటు చేసి కనీస వేతనం 26,000గా గుర్తించి 12 సంవత్సరాలు కావస్తుందని అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా నేడు కుటుంబంలోని కనీసం 6 మంది సభ్యులు కడుపునిండా తినాలంటే ఆహ్లాదకరమైన జీవితాన్ని జీవించాలంటే కచ్చితంగా కనీస వేతనం 42000గా చేయాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం లో ఉన్న స్కీం లలో పనిచేసే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం చేసేటువంటి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని లేకుంటే కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించడంతోపాటు పని భారాన్ని తగ్గించాలని కోరుతూ డిసెంబర్ 1,2, 3 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి లక్షలాదిమంది కార్మికులంతా పార్లమెంటు ను ముట్టడి చేయడం జరుగుతుందని,అప్పటికి కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే మూడు రోజులపాటు ఢిల్లీ నలుమూలల కార్మిక వర్గం అంతా చుట్టుముట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేంతవరకు పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తుందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మెడల్వంచిన జెన్ జెడ్, జన్నాల్ఫా, రైతాంగ పోరాటాల స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా కదిలేందుకు సిద్ధమయ్యారని, కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం పతనం తప్పదని కార్మిక వర్గం తలుచుకుంటే రాజ్యాలు కూలిపోయిన చరిత్ర అనేక దేశాలలో నిరూపణ అయిందని హెచ్చరించారు.




# కూటమి నేతల వ్యాఖ్యలకు వైఎస్సార్‌సీపీ కౌంటర్

**డోన్ : నంది పత్రిక** సెప్టెంబర్ 24 కూటమి నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డోన్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.వైఎస్సార్‌సీపీ డోన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ విమర్శలు చేసే ముందు తమ స్థాయిని తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. వేమన, సుమతీ శతకాల్లోని విలువలను గుర్తు చేస్తూ వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.మాజీ ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కూటమి నాయకులు సమయం, ప్రదేశం నిర్ణయిస్తే ముఖాముఖి చర్చకు రావడానికి సిద్ధమని సవాల్ చేశారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిపై అనవసర విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆయన నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ రాజకుమార్, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, మాజీ ఎంపీటీసీ జానకిరాముడు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాలుట్ల రఘురామయ్య, టౌన్ యూత్ వింగ్ అధ్యక్షుడు చలం వంశీ, సోమశేఖర్ యాదవ్, ఎస్ఎండీ రఫీ, మాజీ కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, నాగేంద్ర మూర్తి, ఆర్ట్ రమణ, కుమార్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పటిష్ట చర్యలు

**మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత**

**మత్తుపదార్థాల నిర్మూలనపై ప్రత్యేక నిఘా**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 24(నంది పత్రిక):–** మహిళలు, చిన్నారుల భద్రత, రహదారి భద్రత, మత్తుపదార్థాల నిర్మూలన అనే మూడు కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టి, క్షేత్రస్థాయిలో వాటి అమలును నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి "త్రిశూల్" కార్యక్రమంపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల రక్షణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో అమలవుతున్న చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఖాదర్ బాషా, ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవి, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, పోలీసు, రవాణా, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రతి నెలా "త్రిశూల్"పై ఉమ్మడి సమీక్షలు** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మహిళా భద్రత, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి నెలా ప్రత్యేక ఉమ్మడి సమీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ మూడు అంశాలను సమగ్రంగా పర్యవేక్షించేందుకు నిర్వహించే ఉమ్మడి సమీక్షలకు "త్రిశూల్"గా నామకరణం చేసినట్లు తెలిపారు. జిల్లాల నుంచి అందే నివేదికల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తారని వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు క్షేత్రస్థాయి యంత్రాంగం మరింత చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, బ్లాక్‌స్పాట్‌ల వద్ద లైటింగ్, సూచిక బోర్డులు, రహదారి ఇంజినీరింగ్ తదితర చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. వాహనదారుల్లో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన పెంచడంతో పాటు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు, విద్య, సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారంపై తక్షణమే స్పందించేలా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, యువతను మత్తుపదార్థాలకు దూరంగా ఉంచేందుకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.



**బ్లాక్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి – ఎస్పీ సునీల్ షోరాణ్**

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, మహిళలు – చిన్నారుల రక్షణ, మత్తుపదార్థాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన ప్రతి బ్లాక్‌స్పాట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అవసరమైన చోట రహదారి ఇంజినీరింగ్ మార్పులు, హెచ్చరిక సూచిక బోర్డులు, లైటింగ్, కెమెరాలు తదితర భద్రతా చర్యలను సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఏడాది ఇప్పటివరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సుమారు 3 శాతం తగ్గినట్లు ఎస్పీ తెలిపారు. ఈ పురోగతిని కొనసాగిస్తూ ప్రమాదాలను మరింత తగ్గించేందుకు శాఖల వారీగా నిర్దేశించిన చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శాంతిరాం ఆసుపత్రి పరిసరాల్లోనూ తగినంత లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. తగిన లైటింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉండకూడదని ఎన్‌హెచ్ అధికారులకు స్పష్టం చేశారు. రవాణా శాఖ నిర్వహించే వాహన తనిఖీల్లో పోలీసు శాఖతో సమన్వయం పెంచుకోవాలని, ప్రమాదాలకు కారణమయ్యే వాహనాలు, డ్రైవింగ్ ఉల్లంఘనలపై నిఘా పెంచాలని సూచించారు. రోడ్లపై సంచరించే మూగజీవాల కారణంగా ప్రమాదాలు జరగకుండా వాటికి రేడియం కాలర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**గ్రామాలు, తండాల్లో మహిళా భద్రతపై విస్తృత అవగాహన** మహిళల భద్రతకు సంబంధించి పోలీసులు గ్రామాలు, తండాలను సందర్శించి మహిళలు, బాలికలకు అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలు, చట్టపరమైన హక్కులు, ఫిర్యాదు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా, సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలతో పోలీసుల పరస్పర వ్యవహారశైలి ప్రజాభిప్రాయంపై ప్రభావం చూపుతుందని, మహిళా భద్రతపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**మత్తుపదార్థాలపై నిరంతర నిఘా** పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాలకు ఆకర్షితులు కాకుండా నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకునేలా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. మత్తుపదార్థాల గుర్తింపు, నియంత్రణకు సంబంధించి ప్రతి పోలీసు స్టేషన్‌కు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంచినట్లు, వాటిని వినియోగిస్తూ ప్రతి ఆదివారం తగిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మత్తుపదార్థాల సేకరణ, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. మత్తుపదార్థాల నియంత్రణ, మహిళా భద్రతకు సంబంధించి ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచి ప్రజాభిప్రాయాన్ని మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

# పల్లె పండుగ 3.0 కు శ్రీకారం

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 24, నంది పత్రిక** మన గ్రామాలను మరింత సుందరంగా, మౌలిక వసతులతో తీర్చిదిద్దేందుకు ప్రతిష్టాత్మకమైన 'పల్లె పండుగ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పంచాయతీరాజ్ ఏఈలు, డిప్యూటీ ఈఈ లతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించాను. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 18 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రతిపాదనలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఆమె చేశాను.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి



**జూపాడు బంగ్లా సెప్టెంబర్ 24 (నంది పత్రిక)** తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం వీఆర్ఏలు ఆర్డిఓ వెంకట శివకు వినతి పత్రం అందజేశారు. వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయడంతో పాటు వేతనాలు పెంచాలని, నామిని విఆర్ఏలను గుర్తించాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన విధులను నిర్వహిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వము,అధికారులు సానుకూలంగా పరిశీలించి తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యదీప్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# 51 మందికి రూ.92.83 లక్షల ఎల్.ఓ.సిలు మంజూరు.

**పేదల వైద్యానికి అండగా కూటమి ప్రభుత్వం.**

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**







**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక**అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ మైలవరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య సహాయాన్ని అందిస్తోందని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తాజాగా 51 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.92,83,607 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి.)లను మంజూరు చేశారు. మంజూరైన ఎల్.ఓ.సిలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. ఖరీదైన వైద్యాన్ని చేయించుకునే స్థోమత లేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్), ఎల్.ఓ.సిల ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే వైద్య సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.మైలవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు పేర్కొన్నారు. అత్యవసర వైద్యం అవసరమైన పేదలు ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఎల్.ఓ.సిలు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కు కృతజ్ఞతలు తెలిపారు.

# వాగులు, వంకల వద్ద నిరంతర పర్యవేక్షణ

**- వర్షాల వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ చర్యలు**

**- అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు**

**- భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్**



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, వంతెనలు, చెరువులు, ఇతర జలవనరుల వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో వాగులు, వంకల్లో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం క్షేత్రస్థాయి సుడిగాలి పర్యటనలో భాగంగా హెచ్. ముత్యాలంపాడు వంతెన, వెలగలేరు తదితర ప్రాంతాలను సందర్శించారు. వర్షాల పరిస్థితి, వాగులువంకల్లో నీటి ప్రవాహం, వంతెనల స్థితిగతులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరిగిన సందర్భాల్లో ప్రజలు వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులు, రహదారుల వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం గమనించాలని, ఎక్కడైనా రాకపోకలకు ఇబ్బంది లేదా ప్రమాదకర పరిస్థితి ఏర్పడే అవకాశముంటే వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, వాగులు, వంకల పరిస్థితిని స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే అత్యంత ప్రాధాన్యతగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వర్షాల పరిస్థితిని నిరంతరం అంచనా వేస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.



# విద్యార్థుల ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు

**సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 20 వరకు నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24, నంది పత్రిక** ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆధార్ వివరాల నవీకరణకు ఈ నెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని విద్యార్థులతో పాటు మ్యాండటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎం బి యు) చేయించుకోవాల్సిన విద్యార్థులకు ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా ఆధార్ సేవలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధార్ సంబంధిత సేవలను మరింత చేరువ చేసేందుకు స్వర్ణ గ్రామంస్వర్ణ వార్డు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆధార్ నమోదు, నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, విద్యార్థులందరికీ నూరు శాతం ఎంబియు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శిబిరాల్లో ప్రతిరోజూ అందించిన ఆధార్ సేవల వివరాలను సేకరించి, కార్యక్రమం పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లాలో అవసరమైన పాఠశాలలను శిబిరాల నిర్వహణకు ఎంపిక చేసి, ఆధార్ కిట్లు, సిబ్బంది, ఇతర అవసరమైన సదుపాయాలను సమకూర్చనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్, ఇతర అవసరమైన ఆధార్ వివరాలను సకాలంలో నవీకరించుకోవాలని సూచించారు.

# వర్షాల వేళ పంటల పరిస్థితిపై జేసీ ఇలక్కియ పరిశీలన

**- క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్**

**- పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పత్తి తదితర పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో పర్యటించి పత్తి పంటలను పరిశీలించారు. వర్షాల కారణంగా పంటలపై పడుతున్న ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వర్షాల కారణంగా పంటలకు ఏదైనా నష్టం సంభవించినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేయాలని, రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి నీటి పారుదలకు అవసరమైన చర్యలు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ లింగాల వంతెనను పరిశీలించి అక్కడి పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వంతెనలు, వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెరువు ప్రాంతాన్నిపరిశీలించారు. చెరువులో నీటి నిల్వ, నీటి ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో నందిగామ ఆర్‌డీవో జి.అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కూలిన చెట్ల ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక**బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.నగరంలో కురుస్తున్న వర్షాలు, గాలులకు తూర్పు నియోజకవర్గంలో ఏర్పడిన పరిస్థితులను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గురువారం ఉదయం స్వయంగా పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్లో గుమ్మడి బజార్లో పడిన పెద్ద వృక్షాన్ని, 19వ డివిజన్ పకీర్ గూడెం కమ్యూనిటీ హాలు దగ్గర ఇంటిపై పడిన భారీ వృక్షాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వర్షాలకు పడిన ఈ పెద్ద చెట్లను తొలగించాల్సిందిగా కార్పోరేషన్ అధికారులను ఆదేశించానన్నారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా నగరంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కొండ ప్రాంతా వాసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, కొండ రాళ్ళు పడే అవకాశం ఉన్న ప్రాంతాల గురించి ముందుగానే తెలిస్తే తనకు తెలియజేయాలని అధికారులను పంపి రక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదే విధంగా పురాతన భవనాల్లో ఉండే వారు కూడా, పెద్ద చెట్లు ఉన్న ప్రాంతాల్లో నివాసితులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సూచించారు. వర్షం వల్ల నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల గంగాధర్, భాగం సాయి ప్రసాద్, రత్న రమేష్, పడమట సతీష్ చంద్ర, దయాల శిరీష గాంధీ, పడాల వాసు, దున్న యేసురత్నం, నిమ్మల జ్యోతి, కోటివి దతల కోటేశ్వరరావు, పునుగుపాటి మోహన్రావు, పరసా రఘు, పడాల నాగు పాల్గొన్నారు.



## భారీ వర్షాలు, బలమైన గాలులతో దెబ్బతిన్న చింతలపాడు గ్రామంలో

# జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన





### దెబ్బతిన్న ప్రతి ఇంటినీ వెంటనే ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న గృహాల వివరాలను సమగ్రంగా సేకరించాలి జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.

**విజయవాడ తిరువూరు (చింతలపాడు) బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24, నంది పత్రిక** తిరువూరు మండలం చింతలపాడు గ్రామంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, వీచిన బలమైన గాలుల కారణంగా దెబ్బతిన్న గృహాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. గ్రామంలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, భారీ వర్షాలు, గాలుల కారణంగా నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధితులు ఎవరూ అధైర్యపడవద్దని, నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. చింతలపాడు గ్రామంలో సుమారు 70 గృహాలు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో దెబ్బతిన్న ప్రతి ఇంటిని వెంటనే ఎన్యుమరేషన్ చేసి, పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న గృహాల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన గృహాల వివరాలతో సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, అర్హులైన బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "వర్షాలు, గాలుల కారణంగా నష్టపోయిన ఒక్క బాధిత కుటుంబం కూడా నష్టపరిహారం విషయంలో మిగిలిపోకూడదు. ప్రతి ఇంటి నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించాలి" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఆహారం, తాగునీరు తదితర అంశాలపై ఆరా తీశారు. వర్షాలు పూర్తిగా తగ్గే వరకు బాధితులు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, బాధితులకు సమయానుకూలంగా భోజనం, తాగునీరు అందించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గిన వెంటనే గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతోపాటు, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా డయేరియా, మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు వైద్య, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని వైద్య, పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను పూర్తిగా శుభ్రపరిచి, క్లోరినేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలు కనీసం వారం రోజుల పాటు కాచి చల్లార్చిన నీటినే తాగునీటిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, చెరువులు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు నిరంతరం అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా వాగులు, చెరువులు మరియు నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని హెచ్చరించారు. పిల్లలు, వృద్ధులు, ఇతరులు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనంతరం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో పర్యటించి వర్షాలు, గాలుల కారణంగా దెబ్బతిన్న గృహాలను పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా బాధితులకు అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ వారికి భరోసా కల్పించారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి అర్హత మేరకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమైన సేవలను ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. ఈ పర్యటనలో తిరువూరు ఆర్డీవో అరవ కుమార్, తహసిల్దార్ డి.చంద్రమౌళి, ఎంపీడీవో రవిబాబుతో పాటు రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు..





## విద్యాధరపురం చెరువు సెంటర్‌లో ఘనంగా డూండి గణేష్ పూజా కార్యక్రమం

### భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న ,



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** విద్యాధరపురం చెరువు సెంటర్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన డూండి గణేష్ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాధరపురం చెరువు సెంటర్‌లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రి నారా లోకేష్ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , బుద్ధా వెంకన్న పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో నిర్వాహకులు, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. డూండి గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయకులు భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ కె నాగుల్ మీరా, దేవినేని చందు, ఎర్రుబోతు రమణ, వెలగపూడి శంకర్ బాబు, కోగంటి రామారావు స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటాలి...

### వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం ఎంపీటీసీలు బలంగా నిలబడ్డారు... పదవీకాలం ముగిసిన తెలుగుదేశం ఎంపీటీసీలను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**కొత్తపేట బ్యూరో చీఫ్ ఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు సత్తా చాటాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థలు ఎన్నికలు అరాచకాలు బెదిరింపులతో సాగాయని అయినా తెలుగుదేశం పార్టీ నుంచి ఎంపీటీసీలుగా పలువురు ప్రజాభిమానంతో విజయం సాధించి తమ సత్తా చాటారన్నారు. గురువారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో ఇటీవల పదవీకాలం ముగిసిన తెలుగుదేశం ఎంపీటీసీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా సత్కరించారు. ఆత్రేయపురం మండలం నుంచి ఉచ్చిలికి చెందిన మట్టా లక్ష్మి, రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన సకినాల నాగజ్యోతి గణపతి, కేతరాజుపల్లి కి చెందిన పమ్మి శాంతి కుమారి, వెదిరేశ్వరం కు చెందిన గంటా సుబ్బారావు, ఆలమూరు మండలం ఆలమూరుకు చెందిన గంగుల నాగజ్యోతి, జొన్నాడకు చెందిన మారిశెట్టి శ్రీనివాస్, కొత్తపేట మండలం మోడేకుర్రుకు చెందిన రెడ్డి శ్రీనివాస్, మందపల్లి కి చెందిన సిద్ధంశెట్టి సత్యనారాయణ, వానపల్లికి చెందిన మాకే నాగభూషణం, బల్ల సుధారాణి, బిల్లకుర్రుకు చెందిన చిత్రపు ఆనంద్ లను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో స్థానిక సంస్థల ప్రతినిధులకు ఎటువంటి ప్రాధాన్యత లేదని, గ్రామాల్లో ఏ విధమైన అభివృద్ధి జరగలేదని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రెండు సంవత్సరాల్లో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా స్థానిక సంస్థల ప్రతినిధులకు ఈ రెండేళ్ల కాలంలో ప్రజల నుంచి తగినంత గౌరవం దక్కిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానాన్ని కూటమి అభ్యర్థులే గెలుచుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

# బాలికలు విద్యతో పాటు వ్యక్తిగత రక్షణపై అవగాహన కలిగి ఉండాలి





### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్, 24 సెప్టెంబర్, నంది పత్రిక** వసతి గృహాల్లోని విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత సంరక్షణ, భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

గురువారం భీమవరం, నరసయ్య అగ్రహారంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ కళాశాల బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతిగృహ పరిసర ప్రాంతాలు, వంటశాల, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, భోజన సదుపాయాలు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. వసతిగృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించారు. వారు ఏ విధంగా చదువుతున్నారో, విద్యా ప్రగతి ఎలా ఉంది, భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలనుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకుని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. బాలికలు తమ నివాసాలకు దూరంగా వసతిగృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నందున, చదువుతో పాటు వ్యక్తిగత భద్రత విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ప్రతి బాలిక తన మొబైల్ ఫోన్‌లో పోలీస్ శాఖకు సంబంధించిన శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వసతిగృహం నుంచి కళాశాలకు వెళ్లే సమయంలో లేదా ఇతర సందర్భాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు వెంటపడటం, వేధింపులకు పాల్పడటం వంటి పరిస్థితులు ఎదురైతే వెంటనే శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శక్తి యాప్ వినియోగంపై ప్రతి విద్యార్థినికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న వివిధ సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. బాలికలు కూడా ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ వంటి సాంకేతిక విద్యా రంగాలపై ఆసక్తి పెంచుకుని, ఆయా రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ముందుగానే నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు క్రమబద్ధంగా కృషి చేయాలని తెలిపారు. వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, మంచి ఆహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఎ.వి. సూరిబాబు, భీమవరం వన్‌టౌన్ సీఐ ఎ. రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ అందాల పోటీల్లో మెరిసిన ఆదిలాబాద్ యువతి



ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చెందిన గిరిజన యువతి ప్రీతి ముండే జాతీయ స్థాయి అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఈ నెల 19న జరిగిన 'మిస్ డివైన్ బ్యూటీ 2026' గ్రాండ్ ఫినాలేలో ఆమె 'మిస్ ఇండియా ఎర్త్ వాటర్ 2026' కిరీటాన్ని కైవసం చేసుకుంది. దీంతో పాటు 'మిస్ కంజీనియాలిటీ' ప్రత్యేక పురస్కారాన్ని కూడా గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. డివైన్ బ్యూటీ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో ప్రీతి ముండే తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. మహారాష్ట్రకు చెందిన ఆర్య ఆవధూత్ ప్రధాన టైటిల్ అయిన 'డివైన్ మిస్ ఎర్త్ ఇండియా 2026'ను గెలుచుకోగా, ముఖ్యమైన ఎలిమెంటల్ టైటిల్స్‌లో ఒకటైన 'వాటర్' కిరీటాన్ని ప్రీతి దక్కించుకుంది. ఇంద్రవెల్లి మండలం హీరాపూర్ అనే చిన్న గిరిజన గ్రామానికి చెందిన ప్రీతి పట్టుదలతో తన కలను సాకారం చేసుకుంది. తల్లిదండ్రులు ముండే ప్రహ్లాద్, ఉమా. గ్రామీణ నేపథ్యం నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ప్రీతి మోడలింగ్ రంగంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. గతంలో 'మిస్ హైదరాబాద్ రన్నరప్', 'మిస్ మహారాష్ట్ర (బ్రెయిన్ విత్ బ్యూటీ)' వంటి టైటిల్స్‌ను కూడా గెలుచుకుంది. మోడలింగ్‌తో పాటు జ్యోతిష్యం, టారోట్ రీడింగ్ వంటి అంశాలపై కూడా ఆమెకు ఆసక్తి ఉంది. ఒక మారుమూల ఏజెన్సీ గ్రామం నుంచి వచ్చిన యువతి జాతీయ వేదికపై విజయం సాధించడంపై ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ప్రీతి నిరూపించిందని అభినందిస్తున్నారు.

# భీమవరం పట్టణంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక**భీమవరం పట్టణంలో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు.తొలుత రజక పేటలోని రహదారులు, డ్రైనేజీలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలవలన పట్టణంలో ఇంతటి భారీ వర్షాలు ఉన్నప్పటికీ ఎక్కడ జనజీవనానికి ఆటంకం లేకుండా సజావుగా సాగుతున్నదని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం నూతనంగా నిర్మించిన రహదారులు, కాలువలను పరిశీలిస్తూ రైల్వే స్టేషన్ రోడ్డును ఆనుకుని ఉన్న డ్రైనేజీలో నీటి ప్రవాహ స్థితిని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి డి ఎన్ ఆర్ కళాశాల రోడ్డులో నూతనంగా నిర్మించిన కల్వర్టులను పరిశీలించి, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మెంటేవారితోటలోని మిరిమియాకోడు లాకుల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తా చెదారం లేకుండా తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నరసయ్య అగ్రహారంలోని బిసి సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న ఆహారం, విద్యా సౌకర్యాలు, వసతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.చినరంగనిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించి, పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.స్థానిక ఇండస్ట్రియల్ ఏరియా ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు నూతనంగా నిర్మించిన డ్రైనేజీ, కల్వర్టులను పరిశీలించారు. అక్కడ పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. పట్టణంలో ఎక్కడా మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన త్రాగునీరు కలుషితం కాకుండా ప్రజలకు సురక్షితమైన తాగునీటిని నిరంతరం సరఫరా చేయాలని తెలిపారు. శానిటేషన్, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులుం సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంతర సేవలు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ తాతాబాబు, యం హెచ్ ఒ డా. రాజేష్, ఎ.ఇ లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





## అక్టోబర్ 1 మధ్యాహ్నం నుండి పింఛన్ల పంపిణీ చేస్తాం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** ఏలూరు జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభం కానుంది.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గురువారం మునిసిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివరాలను వెల్లడించారు.జాతీయ బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 28 నుండి 30 వరకు సమ్మెలో ఉంటున్నందున,అక్టోబర్ 1వ తేదీ ఉదయం బ్యాంకుల నుండి నగదు ఉపసంహరించి,అదే రోజు మధ్యాహ్నం నుండి పంపిణీ చేస్తారు.అక్టోబర్ 1వ తేదీన పింఛను తీసుకోలేని వారికి అక్టోబర్ 3వ తేదీన అందజేస్తారు.సచివాలయ,ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పింఛన్లను పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.పింఛనుదారులు ముందస్తుగా ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ కోరారు.ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ పీడీ టి.విజయలక్ష్మి,డీపీఓ మల్లికార్జునరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం నియోజకవర్గ క్షేత్రస్థాయి పర్యటన.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



# దువ్వ గ్రామంలో రూ. 2.80 కోట్లతో నిర్మించిన స్లూయిస్ గేట్లు, రిటైనింగ్ వాల్ తో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం.





### భారీ వర్షాల నేపథ్యంలో తణుకు నియోజకవర్గంలోని నీటి ప్రవాహ పరిస్థితులు, నిర్మాణాల పనితీరు పరిశీలన.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తణుకు(దువ్వ ), బ్యూరో చీఫ్ 24 సెప్టెంబర్ నంది పత్రిక** భారీ వర్షాలు, వరదలు వచ్చిన ఇళ్లు, పంట పొలాలు ముంపునకు గురికాకపోవడమే నిర్మాణాల సామర్థ్యానికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం దువ్వ గ్రామంలో ప్రతి వర్షాకాలంలో తలెత్తే వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన ఐదు స్లూయిస్ గేట్లు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు

**శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రతి వర్షాకాలంలో భారీగా వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు గ్రామంలోకి చేరడంతో దువ్వ గ్రామంలోని వందలాది కుటుంబాలు, పరిసర ప్రాంతాల్లోని వేలాది ఎకరాల వ్యవసాయ భూములు ముంపునకు గురై ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముంపు నివారణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 2 కోట్ల 80 లక్షల రూపాయలు తో ముంపు నివారణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఎస్డీఆర్ఎఫ్ తదితర నిధుల సహకారంతో దువ్వ, పరిసర ప్రాంతాల్లో నీటి ముంపును నివారించేందుకు మొత్తం రూ.2.80 కోట్ల వ్యయంతో ఐదు స్లూయిస్ గేట్లు, రక్షణ గోడ (రిటైనింగ్ వాల్) నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని నియంత్రితంగా బయటకు పంపించేందుకు, నీటి ప్రవాహాన్ని క్రమబద్ధీకరించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. స్లూయిస్ గేట్లు, రిటైనింగ్ వాల్ నిర్మాణం కారణంగా దువ్వ గ్రామంలోని సుమారు 500 పేద కుటుంబాలకు వరద ముంపు ముప్పు తగ్గిందని తెలిపారు. అలాగే చల్లచింతల, ఎనిమిది రోడ్ల డ్రెయిన్ పరిధిలోని దాదాపు 1,000 ఎకరాల వ్యవసాయ భూములు ముంపునకు గురికాకుండా రక్షణ కల్పించగలిగామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, రెవెన్యూ తదితర శాఖల అధికారులకు సూచించారు.తనుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు పరిసర ప్రాంతాల్లో బుధవారం భారీ వర్షపాతం నమోదైందని, జిల్లాలోనే అత్యధికంగా సుమారు 117 మి.మీ. వర్షపాతం నమోదైనప్పటికీ దువ్వ గ్రామంలో ఇళ్లు, పంట పొలాలు ముంపునకు గురికాకపోవడం నిర్మించిన స్లూయిస్ గేట్లు, రిటైనింగ్ వాల్ పనుల సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన పనులు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం అందిస్తున్నాయని పేర్కొన్నారు. తొలిత తణుకు లోని ఉండ్రాజవరం జంక్షన్ వద్ద డ్రైనేజీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. భారీ వర్షం కారణంగా డ్రైన్లలో చెత్త, ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు వెళ్లిపోయెలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. తణుకు మండలం, దువ్వ గ్రామం జడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న డ్రైన్ ను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తో కలిసి పరిశీలించారు. డ్రైన్ పూడికతీత పనులు గూర్చి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. తణుకు పట్టణంలో ఆర్.పి రోడ్డు కల్వర్టు వద్ద మురుగు నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం తణుకు, ఇరగవరం కాలనీ లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని ప్రతి గదిని నిశితంగా పరిశీలించి బాలికలకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతులు, వ్యక్తిగత మరుగుదొడ్లు మౌలిక వసతులు తదితర అంశాలను వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ను రీ మోడలింగ్ చేసిన తరువాత ఎంతో ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు. హాస్టల్ ను ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడవలసిన బాధ్యత హాస్టల్ సిబ్బందే అని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని వృద్ధిలోనికి రావాలని విద్యార్థులకు హితవు పలికారు. వసతి గ్రహాల్లోని పిల్లలు తమ సొంత బిడ్డలవలే భావించి వారికి ఎటువంటి లోటు లేకుండా చూడాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్ దే అని హాస్టల్ వార్డెన్ వై. అరుణకు తెలిపారు. అధిక వర్షం కారణంగా హాస్టల్ చుట్టుప్రక్కల నిలిచి ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించవలసిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

**తణుకు జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.** తణుకు నియోజకవర్గ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తణుకు జిల్లా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. డయాలసిస్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి రోగులకు పొందుతున్న సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఒ పి విభాగంలోని రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల పంపిణీ వంటి అంశాలను పరిశీలించారు. ఆస్పత్రి సందర్శించే ప్రతి వ్యక్తికి ఎంతో ఓపికగా, వాత్సల్యంతో సేవలను అందించాలని వైద్యాధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కె. సాయికిరణ్ పాల్గొన్నారు.

ఈ పర్యటనలో తణుకు మున్సిపల్ కమిషనర్ టి. రామ్ కుమార్, ఎమ్మార్వో అశోక్ వర్మ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 24 నంది పత్రిక** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తొ కలిసి గురువారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, జిల్లాలో ప్రస్తుతానికి –52% వర్షపాత లోటు నమోదైనప్పటికీ భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఈ తీవ్ర వర్షాలు, ఈదురుగాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోకుండా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా సాగునీటి శాఖ, విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి, విపత్తు నిర్వహణ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. చెట్లు కూలిన వెంటనే సంబంధిత శాఖల సిబ్బంది రంగంలోకి దిగి మార్గాలను పునరుద్ధరిస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెం ప్రాంతంలో చెత్త, డంపింగ్ యార్డ్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కొత్త పాలసీ కింద ఘనవ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను మంజూరు చేసిందని, దీని కోసం స్థానిక ఎమ్మెల్యే చొరవతో స్థల సేకరణ మరియు 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

**తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కంపోస్ట్ యార్డ్ అవసరం ఉందని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 84 వేల టన్నుల వ్యర్థాలను ప్రాసెస్ చేసి వినియోగయోగ్యంగా మార్చినట్లు ఆయన వెల్లడించారు.అనంతరం పెంటపాడు మండలం, పరిమెళ్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం లోని విద్యార్థుల సౌకర్యాలు, విద్యాభ్యాసం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు తాము అభ్యసించిన సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలను అడిగి ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించిన టవల్స్, దుప్పట్లు, షు వంటి పరికరాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యార్థులు తోటి వారి పట్ల ప్రేమ అభిమానాలు ఉండేలా ప్రవర్తించాలని విద్యార్థులకు హితవు పలికారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులచే స్వయంగా పాఠ్యాంశాలను చదివించి విద్యా ప్రమాణాలను అంచనా వేశారు. విద్యార్థులు తరచూ లైబ్రరీ లకు వెళ్లి పుస్తకాలను అభ్యసించడం అలవాటుగా చేసుకోవాలని అన్నారు. మంచి పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెంపొంది ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులను జాగ్రత్తగా పర్యవేక్షించాలని హాస్టల్ వార్డెన్ రామకృష్ణకు సూచించారు. ఈ పర్యటనలో తాడేపల్లిగూడెం పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో ఎం సూర్యారావు, ఎమ్మార్వో వై రవికుమార్, ఎంపీడీవో ఎం వెంకటేష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com